

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 209 పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 31 - డిసెంబర్- 2024

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## బెజవాడకు మెట్రోహారం ..



విజయవాడ మెట్రో రైల్ స్టేషన్లు ఖరారయ్యాయి.

తొలి దశలో గన్నవరం నుంచి ఏలూరు రోడ్డు మీదుగా పీఎన్‌బీఎస్ కారిడార్ - 2 లో 12 మెట్రో స్టేషన్లను ఖరారు చేసింది.

విజయవాడ డిసెంబరు 30 : విజయవాడ నగరానికి మరో మణిహారం రూపుదిద్దుకుంటోంది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది.

## జనవరి 4న రాజమండ్రిలో 'గేమ్ చేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్




రామ్ చరణ్ లీడ్ రోల్ లో గేమ్ చేంజర్

శంకర్ దర్శకత్వంలో భారీ చిత్రం

జనవరి 10న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్

అమరావతి: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో సౌతిండియా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న గేమ్ చేంజర్ చిత్రం జనవరి 10న

## భారీగా కురుస్తున్న మంచు..



ఢిల్లీ: కొత్త సంవత్సరానికి ముందు జమ్మూ కశ్మీర్‌లో మంచు భారీగా కురుస్తోంది. ఈ ప్రభావం జనవరి 1, 2 తేదీల్లో కూడా ఉంటుందని, కొన్ని కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశాలు కూడా ఉన్నాయని వెదర్ రిపోర్ట్ అధికారులు ప్రకటించారు. ఆ తర్వాత జనవరి 3, 6 తేదీల మధ్య కశ్మీర్ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాలలో భారీ హిమపాతం ఉండవచ్చని వెల్లడించారు. దీంతో జమ్మూ డివిజన్‌లోని అనేక ప్రాంతాలు కూడా ప్రభావితం కానున్నాయి.

## మహిళల రక్షణకు చర్యలు తీసుకోవాలి.. తమిళనాడు గవర్నర్‌కు నటుడు విజయ్ వినతి



ఢిల్లీ: : తమిళనాడులో శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని, శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని టీవీకే పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని తాము ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన చెప్పారు. ఈ మేరకు తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవికి విజయ్ ఒక వినతి పత్రం ఇచ్చారు. అదేవిధంగా తమిళనాడులో ఇటీవల తీవ్ర ప్రభావం చూపిన ఫెంగాల్ తుఫాను అంశాన్ని కూడా నటుడు విజయ్ తన పిటిషన్‌లో ప్రస్తావించారు. ఫెంగాల్ తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్రంగా ప్రభావితమైన వారికి ఇప్పటికీ సరైన రిలీఫ్ అందలేదని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు కేంద్ర ప్రభుత్వం వెంటనే రిలీఫ్ ఫండ్‌ను రిలీజ్ చేసేలా చర్యలు తీసుకోవాలని నటుడు గవర్నర్‌ను కోరారు.

# జగన్‌కు క్రెడిబులిటీ లేదు.. సీఎం చంద్రబాబు విసుర్లు

- జగన్ ఎప్పుడు ఏం చేస్తారనేది అతనికే తెలియదని ఎద్దేవా చేశారు.
- వాస్తవాలు లేకుండా జగన్ మాట్లాడతారని మండిపడ్డారు.
- ఏపీ సచివాలయంలో సాగునీటి ప్రాజెక్ట్‌లపై సీఎం చంద్రబాబు పవర్ ప్రజెంటెషన్
- 7 మండలాలు తెలంగాణలో ఉన్న వాటిని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి చెప్పి వాటిని ఏపీలో విలీనం చేశామని గుర్తుచేశారు.



వివరాలు 2లో..

అమరావతి డిసెంబరు 30 : వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికు క్రెడిబులిటీ లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఐదేళ్లలో ఏం జరిగింది...ఇప్పుడు ఏం జరిగింది అని ప్రజలు చూస్తున్నారన్నారు. జగన్ ఎప్పుడు ఏం చేస్తారనేది అతనికే తెలియదని ఎద్దేవా చేశారు. క్రెడిబిలిటీ లేని నాయకులు, హిడెన్ ఏజెండాతో మాట్లాడతారని సెటైర్లు గుప్పించారు. వాస్తవాలు లేకుండా జగన్ మాట్లాడతారని మండిపడ్డారు. అబద్ధాలతో రాజకీయం చేశారని.. ఇప్పుడు అలాకాదని అన్నారు. రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇవాళ(సోమవారం) ఏపీ సచివాలయంలో సాగునీటి ప్రాజెక్ట్‌లపై సీఎం చంద్రబాబు పవర్ ప్రజెంటెషన్ ఇచ్చారు. మీడియా, ఫైనాన్స్, వ్యవస్థలు, వ్యక్తులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని చెప్పారు. వాటర్ సెక్యూరిటీకి ఎంతో ప్రాధాన్యం ఇచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## తెలంగాణలో క్రైం రేట్ పెరిగింది.. సీఎం రేవంత్‌పై కవిత ధ్వజం



- పోలీసులు కాంగ్రెస్ నాయకుల చుట్టూ తిరగడం తప్ప ఏమీ చేయడం లేదని ధ్వజమెత్తారు.
- మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం
- తెలంగాణ యూనివర్సిటీకి వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్

నిజామాబాద్ డిసెంబరు 30 : తెలంగాణ రాష్ట్రంలో క్రైం రేట్ పెరిగింది.. శిక్షలు తగ్గాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. క్రైం రేటు పది శాతం పెరిగిందన్నారు.

## ఎప్పుడు బయటకు రావాలో కేసీఆర్‌కు తెలుసన్న కేటీఆర్



- కేవలం ప్రచారం కోసమే సీఎం సినిమా వాళ్ల గురించి మాట్లాడుతున్నారని విమర్శ
- హామీలు, సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారని వ్యాఖ్య
- ఏసీబీ నమోదు చేసిన కేసులో బలం లేదని సీఎంకు తెలుసని వ్యాఖ్య

# అల్లు అర్జున్ ప్రస్తావన తెచ్చిన ఏపీ డిప్యూటీ సీఎం

సంధ్య థియేటర్ ఘటనపై స్పందించిన పవన్ కల్యాణ్

అయితే మీడియాలో కొన్ని కథనాలపై నిర్మాత ఎస్కేఎన్ అభ్యంతరం

పవన్ వ్యాఖ్యల ఫుల్ వీడియో పంచుకున్న వైనం



అమరావతి: డిసెంబంర్ 30 ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ అల్లు అర్జున్ అంశంపై స్పందించి, కొన్ని వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. మీడియాలో ఎక్కడ చూసినా పవన్ వ్యాఖ్యలే కనిపిస్తున్నాయి. అయితే, ఈ ఘటనలో అల్లు అర్జున్ తప్పిదం ఉందని పవన్ అన్నట్టుగా కొన్ని కథనాలు రాగా, వాటిని టాలీవుడ్ నిర్మాత, అల్లు కుటుంబ సన్నిహితుడు ఎస్కేఎన్ ఖండించారు. దురదృష్టవశాత్తు జరిగిన ఘటనలో ప్రతి ఒక్కరూ అల్లు అర్జున్ ను ఒంటరివాడ్ని చేశారు... ఈ ఘటనలకు అల్లు అర్జున్ ఒక్కడ్నే ఎలా నిందిస్తారు?... ఇదీ అల్లు అర్జున్ గురించి, సంధ్య థియేటర్ ఘటన గురించి పవన్ కల్యాణ్ చెప్పింది అంటూ ఎస్కేఎన్ వివరణ ఇచ్చారు. తప్పుడు సమాచారానికి, పుకార్లకు స్వస్తి పలకడానికి ఇదే సమయం అంటూ, ఇవాళ పవన్ మీడియాతో మాట్లాడిన వీడియోను కూడా ఎస్కేఎన్ పంచుకున్నారు.

## కొత్త సంవత్సరంలో కొత్త బాస్‌లు.. కమలం పార్టీలో నయా జోష్




అధికారంలోకి రాని రాష్ట్రాల్లో ఎలాగైనా పాగా వేయాలనే లక్ష్యంతో పావులు

తెలంగాణలో బీజేపీకి మంచి అవకాశాలు ఉన్నా..

రానున్న కొత్త సంవత్సరమైనా దక్షిణాది రాష్ట్రాల్లో బలపడేందుకు బీజేపీ ఎత్తులకు పై ఎత్తులు వేస్తోంది.

## హోంమంత్రి అనితతో ఎంపీ కేశినేని చిన్ని కీలక భేటీ..

- కేంద్ర ప్రభుత్వం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, నిధుల గురించి చర్చించారు.
- ఏపీకి కేంద్ర ప్రభుత్వం నుంచి 118 సంస్థలు రావాల్సి ఉందని...



## రేవంత్ ఈగో చల్లబడింది..



వివరాలు 2లో..

హైదరాబాద్, డిసెంబర్ 30: పుష్ప 2 చిత్రం ప్రీ రిలీజ్ సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. సోమవారం అమరావతిలో మీడియాతో పవన్ కల్యాణ్ చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరుతోపాటు.. పుష్ప 2 చిత్ర హీరో అల్లు అర్జున్ అంశంపై ఆయన మాట్లాడారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడుతూ.. సినిమా వాళ్లను పిలిపించుకుని..

సీఎం రేవంత్‌రెడ్డి ఇష్యూ సెటిల్ చేసుకున్నారని స్పష్టం

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏం మాట్లాడారో తనకు సంబంధం లేదని కేటీఆర్ కుండ బద్దలు కొట్టారు.

కాంగ్రెస్ పార్టీ నేతగా ఉన్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ వాఖ్యాలపై పవన్ కేటీఆర్ స్పందించాలని కోరగా..

## తెలంగాణ సమస్య అయిపోయింది.. బీసీ సమస్య ఎత్తుకొన్న..



2లో

- కేటీఆర్, హరీష్ రావులకు సినిమా చూపిస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్పష్టం
- పదేండ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని లూటీ చేశారని మండిపడ్డారు.
- కేటీఆర్‌కి మంచి బుద్ధి ప్రసాదించాలని ఆ దేవుడ్ని కోరుకుంటున్నానన్నారు.

హైదరాబాద్, డిసెంబర్ 30: కొత్త ఏడాదిలో బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు సినిమా చూపిస్తామని

## 'తెలుగుతల్లికి జలహారతి'... భారీ ప్రాజెక్టు పేరు ప్రకటించిన సీఎం చంద్రబాబు



వివరాలు 2లో..

అమరావతి డిసెంబర్ 30: ఏపీ ప్రభుత్వం భారీ ఎత్తున తీసుకువస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాజెక్టు పేరును ప్రకటించారు. 'తెలుగుతల్లికి జలహారతి' అని ప్రాజెక్టు పేరు వెల్లడించారు. ప్రాజెక్టు గురించి చెబుతూ, రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగితే రతనాల సీమ అవుతుందని అన్నారు. రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తరచుగా కరవు బారినపడుతున్నాయని వివరించారు. పరీవాహక ప్రాంతాల్లోని రాష్ట్రాల నీటి వినియోగం కారణంగా... కృష్ణా నదిలో తగినంత నీటి లభ్యత ఉండడం లేదని వివరించారు. ఒక్క గోదావరి నదిలో మాత్రమే ఆశించిన మేర జలాలు అందుబాటులో ఉంటున్నాయని చంద్రబాబు తెలిపారు. గోదావరి నీటిని మళ్లించలగితే రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చని పేర్కొన్నారు. నదులు అనుసంధానం చేయగలిగితే రాష్ట్ర వ్యవసాయ రంగానికి నీటి కొరత అనే మాట వినిపించదని స్పష్టం చేశారు. గోదావరి నుంచి కనీసం 300 టీఎంసీల నీటిని కృష్ణా నదికి తీసుకురావడం... కృష్ణా పశ్చిమ, తూర్పు డెల్టాలకు నీళ్లు ఇచ్చిన తర్వాత ఇక్కడ్నించి బనకచర్లకు నీటిని తీసుకువెళ్లడం ఈ ప్రాజెక్టులో ప్రధానమైన అంశం. ఇది మూడు దశల్లో ఉంటుంది. దీనిద్వారా వెలుగొండ ఆయకట్టు కూడా కవర్ అవుతుంది.

ఏపీ ప్రభుత్వం భారీ ఎత్తున తీసుకువస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ఏపీకి గేమ్ చేంజర్ అవుతుందన్న చంద్రబాబు నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తామని వెల్లడి

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
మంగళవారం - 31 - డిసెంబర్- 2024

## తెలంగాణలో క్రైం రేట్ పెరిగింది..

# సీఎం రేవంత్‌పై కవిత ధ్వజం

పోలీసులు కాంగ్రెస్ నాయకుల చుట్టూ తిరగడం తప్ప ఏమీ చేయడం లేదని ధ్వజమెత్తారు. జిల్లాలో ఇంత పెద్ద నాయకులు ఉండి ఏం లాభమని.. బీజేపీ ఎమ్మెల్యేలను పని చేయనీయడం లేదని ఫైర్ అయ్యారు. ఇవాళ(సోమవారం) నిజామాబాద్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్ ప్రజలను కళ్లల్లో పెట్టుకుని చూసుకున్నారని చెప్పారు. ప్రజలను మభ్య పెట్టి కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎప్పుడు వస్తారో తెలియదని మండిపడ్డారు. ఆరు నెలల నుంచి పోలీస్ కమిషనర్ ఇక్కడ లేరని చెప్పారు. పోలీసులు కాంగ్రెస్ నాయకుల చుట్టూ తిరగడం తప్ప ఏమీ చేయడం లేదని ధ్వజమెత్తారు. ఇంతవరకు ఎవరికీ రాలేదని కవిత అన్నారు. మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఇసుక అక్రమ వ్యాపారం.. గుట్కా దందా యథేచ్ఛగా సాగుతోందన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని చెప్పిన వారు కమిటీల పేరిట కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షుడిగా నిజామాబాద్‌ను అభివృద్ధి చేస్తారని అనుకుంటే ఇక్కడ హైడ్రా లాగా నిద్రా తెస్తా అంటున్నారని ధ్వజమెత్తారు. ప్రజలను భయాందోళనకు గురి చేయకుండా అభివృద్ధి పనులకు నిధులు తేవాలని కోరారు. రాబోయే రోజులు బీఆర్ఎస్ పార్టీవేనని చెప్పారు. కాంగ్రెస్‌ను నిలదీస్తే బీజేపీకి అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# రేవంత్ ఈగో చల్లబడింది..

సీఎం రేవంత్‌రెడ్డి ఇష్యూ సెటిల్ చేసుకున్నారని స్పష్టం చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగో చల్లబడిందన్నారు. అయితే ఈ వ్యవహారంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏం మాట్లాడారో తనకు సంబంధం లేదని కేటీఆర్ కుండ బద్దలు కొట్టారు. డిసెంబర్ 4వ తేదీ రాత్రి పుష్ప 2 చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మరణించగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్ర గాయాల పాలై.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో గోటితో పోయే దానిని గొడ్డలి వరకు తెచ్చారని తాను అభిప్రాయపడుతున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. రేవంత్ రెడ్డి చాలా గొప్ప నాయకుడని.. ఆయన కింద నుంచి ఎదిగారని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పేరు చెప్పలేదని అలా చేశారని తాను అనుకోవడం లేదన్నారు. రేవంత్ రెడ్డి వీటన్నింటికీ మించిన నాయకుడని... ఎందుకంటే పుష్ప సినిమాకు బెనిఫిట్ షో, టికెట్ రేట్లు పెంచేందుకు ఆయన ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు.

### పేర్ని నాని ఫ్యామిలీకి మళ్లీ నోటీసులు

### లోక్‌సభలో అడుగు పెట్టిన ప్రియాంక

మరి రేవంత్ రెడ్డిని మనం ఎలా తప్పు బడతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. ఇక సినిమా హీరోల పట్ల ప్రజలు ప్రేమ, ఆదరణ చూపుతారన్నారు. అయితే రేవతి మరణించిన నేపథ్యంలో అల్లు అర్జున్ తరపున ఎవరో ఒకరు బాధితుల నివాసానికి.. వెళ్లి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఈ అంశం ఇంత రచ్చ అయ్యేది కాదని పవన్ కల్యాణ్ తెలిపారు. ఇక అల్లు అర్జున్ మామగారు చంద్రశేఖర్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ నేతగా ఉన్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ వాఖ్యాలపై పవన్ కేటీఆర్ స్పందించాలని కోరగా.. ఆయనపై విధంగా స్పందించారు.

## తెలంగాణ సమస్య అయిపోయింది.. బీసీ సమస్య ఎత్తుకొన్న..

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కథ క్లైమాక్స్‌కు వచ్చిందన్నారు. సోమవారం సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. కొత్త ఏడాది 2025లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అరెస్ట్ ఖాయమని జోస్యం చెప్పారు. ఇక కొత్త సంవత్సరంలో హరీష్ రావు కొత్త దారి చూసుకుంటారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం కేసులో బెయిల్‌పరై ఉన్న బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి బీసీల గురించి మాట్లాడే హక్కు ఎక్కడదని సూటిగా ప్రశ్నించారు. కవితకు ఏదో ఒక ఇష్యూ కావాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు.. పదేండ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని లూటీ చేశారని మండిపడ్డారు. తెలంగాణను ఆ పార్టీ నేతలు.. ఓ ఏటీఎంలాగా వాడుకొన్నారని ఆరోపించారు. మతి భ్రమించి మాట్లాడుతున్నారంటూ కేటీఆర్‌పై బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025లో అయినా.. కేటీఆర్‌కి మంచి బుద్ధి ప్రసాదించాలని ఆ దేవుడ్ని కోరుకుంటున్నానన్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి.. మాజీ ప్రధాని, ఇటీవలే దివంగతులైన మన్మోహన్ సింగ్ గురించి.. నాలుగు మంచి మాటలు మాట్లాడతారని తాము భావించామన్నారు. అయితే అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడిన తీరు బాగుందని ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య ప్రశంసించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావడంలో నాటి ప్రధానిగా మన్మోహన్ సింగ్ పాత్ర మరవలేనిదన్నారు. ఇక రానున్న సంక్రాంతికి రైతు భరోసా ఇవ్వబోతున్నామని ప్రకటించారు. ఫార్ములా ఈ రేసు కేసుకి కేటీఆర్ ఎందుకు భయపడుతున్నాడంటూ ఆయన సందేం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత హోదా కోసం కేటీఆర్, హరీష్ రావులు పోటీ పడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయన్నారు. తెలంగాణ సమస్య అయిపోయిందని.. ఇప్పుడు బీసీ సమస్య ఎత్తుకున్నారంటూ బీఆర్ఎస్ నేతల తీరును తప్పు పట్టారు. బీసీలకు అన్యాయం చేశారనే ఎన్నికల్లో ఆ పార్టీ నేతలను బీసీలు బొంద పెట్టారన్నారు. పార్టీ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలని బీఆర్ఎస్ అగ్రనేతలను బీర్ల ఐలయ్య డిమాండ్ చేశారు. కొత్త సంవత్సర వేడుకలను లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జరుపుకోరని తెలంగాణ ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య వెల్లడించారు.

## 'తెలుగుతల్లికి జలహారతి'...

## భారీ ప్రాజెక్టు పేరు ప్రకటించిన సీఎం చంద్రబాబు

నాగార్జునసాగర్ కుడి కాలువపై బొల్లాపల్లి ప్రాజెక్టు వస్తుంది... ఆ తర్వాత వెలుగొండ ప్రాజెక్టు... అక్కడ్నించి బనకచర్ల ప్రాజెక్టుకు నీళ్లు వెళతాయి. నల్లమల అడవులను కొంతమేర నరికి టన్నెల్ ఏర్పాటు చేసిన బనకచర్లకు నీళ్లు తీసుకువెళతాం. ఇదంతా జరిగితే నదుల అనుసంధానం పూర్తవుతుంది. ఈ నదుల అనుసంధానం ప్రక్రియలో ఇవే కాకుండా మరికొన్ని ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే శ్రీకాకుళ, విజయనగరం, విశాఖ, ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లా కొన్ని భాగాలు, నెల్లూరు, కడప, అనంతపురం... ఇలా రాష్ట్రమంతా అనుసంధానమై అదనపు ఆయకట్టు కూడా వస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ ప్రాజెక్టు ఏపీకి ఒక గేమ్ చేంజర్. అందుకే దీనిపేరు కూడా తెలుగుతల్లికి జలహారతి అని నామకరణం చేశాం. అంటే మనం సమర్పించుకోవడం. కన్నతల్లికి రుణం తీర్చుకోవడం అనే అర్థంలో ఈ పేరు పెట్టాం. ప్రధాని మోదీకి ఈ ప్రాజెక్టు నివేదికను పంపిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

## జనవరి 4న రాజమండ్రిలో

# 'గేమ్ చేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్

మొదటి పేజి తరువాయి

వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఇటీవలే అమెరికాలో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ విజయవంతం కావడంతో... చిత్రబృందం ఆ ఊపులోనే ఏపీలో కూడా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించాలని ప్లాన్ చేసింది. ఇవాళ నిర్మాత దిల్ రాజు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసి ప్రీ రిలీజ్ ఈవెంట్ డేట్లపై చర్చించారు. పవన్ వీలునుబట్టి జనవరి 4 లేదా 5వ తేదీన ఈవెంట్ ఉంటుందని దిల్ రాజు ఇంతకుముందే చెప్పారు. ఇవాళ పవన్ తో మాట్లాడిన అనంతరం ఈవెంట్ కు జనవరి 4వ తేదీని ఖరారు చేశారు. రాజమండ్రిలో ఈ ప్రీ రిలీజ్ వేడుకను భారీ ఎత్తున నిర్వహించనున్నారు. ఇవాళ మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయానికి వెళ్లిన దిల్ రాజు.... పవన్ ను కలిసి మాట్లాడారు. రాజమండ్రిలో గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు రావాలని పవన్ ను ఆహ్వానించారు. ఈ భేటీలో ఇరువురి మధ్య సినీ పరిశ్రమకు సంబంధించిన అంశాలపై చర్చ జరిగింది.

## భారీగా కురుస్తున్న మంచు.. పరీక్షలు వాయిదా

మొదటి పేజి తరువాయి

### మంచు తొలగింపు

వాతావరణం అధ్వాన్నంగా ఉన్న నేపథ్యంలో ఆదివారం అనేక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హిమపాతం కురిసింది. ఆ క్రమంలో మంచు తొలగింపు తర్వాత రెండో రోజు జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి. దీంతోపాటు దారిలో నిలిచిన వాహనాలను గమ్యస్థానం వైపు పంపించారు. బనిహాల్, ఖాజిగుండ్ మధ్య రోడ్లు జారడం కారణంగా, డ్రైవర్లు నెమ్మదిగా నడపాలని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

### ఈ సేవలు రద్దు

ఇదే సమయంలో సింథాన్ రోడ్, సోన్‌మార్గ్-కార్గిల్ రోడ్, భదేర్వా-చంబా రోడ్‌తో పాటు జిల్లా రాజోరి, పూంచ్ నుంచి షోపియాన్ (కశ్మీర్) వరకు కలిపే మొఘల్ రోడ్‌లు ఇంకా మంచుతోనే ఉన్నాయి. వీటిని ఇంకా తెరువలేదు. వాతావరణం మెరుగుపడిన తరువాత శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు పునఃప్రారంభించబడ్డాయి. పర్యాటకులు, ప్రయాణికులు ట్రాఫిక్ విభాగం సలహా ప్రకారం ప్రయాణించాలని సూచించారు. అలాగే నేటి నుంచి రైలు సర్వీసులను కూడా పునరుద్ధరించారు. అయితే ఈ రోజు విస్టాడోమ్ సేవలు రద్దు చేయబడ్డాయి.

### ఉష్ణోగ్రతలు ఎలా ఉన్నాయంటే..

ఈ క్రమంలో లోయలోని చాలా జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రత సాధారణం కంటే 2 నుంచి 6 డిగ్రీలు తక్కువగా ఉంది. ఆదివారం రాజధాని శ్రీనగర్‌లో గరిష్ట ఉష్ణోగ్రత 4.7 డిగ్రీల నుంచి 4.2 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. పహల్గామ్‌లో 5.8 డిగ్రీలు, గుల్‌మార్గ్‌లో 5.3 డిగ్రీల నుంచి మైనస్ 2.0 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. జమ్మూలో గరిష్ట ఉష్ణోగ్రత 20.5 కాగా, కనిష్ట ఉష్ణోగ్రత 6.1 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. బనిహాల్‌లో 6.1 డిగ్రీల సెల్సియస్, బాటోట్‌లో 7.9, కత్రాలో 18.0, భదర్వాలో 10.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. లేహ్‌లో గరిష్ట ఉష్ణోగ్రత 0.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. గుల్మార్గ్‌లో పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు సున్నా కంటే తక్కువగా ఉండటం విశేషం.

# జగన్‌కు క్రెడిబులిటీ లేదు..సీఎం చంద్రబాబు విసుర్లు

మొదటి పేజి తరువాయి

దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు గంగా ప్రాజెక్టు చేపట్టిన తర్వాత ఇందిరా గాంధీ సమక్షంలో అగ్రిమెంట్ జరిగిందని గుర్తుచేశారు. గండికోట, సోమశిల విస్తరణ, కండలేరు వంటి ప్రాజెక్టులు ముందుకు తీసుకువెళ్లామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 7 మండలాలు తెలంగాణలో ఉన్న వాటిని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి చెప్పి వాటిని ఏపీలో విలీనం చేశామని గుర్తుచేశారు. దీనికోసం రాష్ట్రపతితో సంతకం చేశాక పార్లమెంట్ సమావేశంలో బిల్లు పెట్టారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### ఎన్టీఆర్ ముందు చూపు..

"ఎన్టీఆర్ నీళ్ల విషయంలో ఎంతో ముందు చూపుతో వ్యవహరించారు. వెలుగొండను నేనే ప్రారంభించి పూర్తిచేశా. అనంతపురం తలసరి ఆదాయంలో ముందు వరుసకు వచ్చింది. రాయలసీమకు నీరు వస్తే డెల్టాతో పోటీపడుతుంది. కృష్ణానదిలో పై నుంచి నీరురావడం లేదు, పట్టిసీమ వచ్చాక సరైన సమయంలో పంట వేయగలుగుతున్నాం. గోదావరి, కృష్ణాలో నీళ్లుతగ్గినా గోదావరిలో నీరు వస్తోంది. రాష్ట్రంలో కరవును సమర్థంగా ఎదుర్కొంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. 2 టీఎంసీల నీటిని బనకచర్లకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకుంటాం. ఓవరాల్‌గా చూస్తే 50 ఏళ్ల సరాసరిలో 3000 టీఎంసీలు గోదావరి నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయి. ఈసారి నీళ్లు రిజర్వాయర్‌లకు పంపాం. ఈరోజు టోటల్ రిజర్వాయర్ కెపాసిటీతో ఉంది. సమర్థంగా నదులు అనుసంధానం చేసి రిజర్వాయర్‌లు కట్టుకుంటే నీటి సమస్య పరిష్కారమవుతుంది. ఏపీకి కరవు, తుఫాను వల్ల ఇబ్బందులు ఉన్నాయి. వంశధార-నాగావళి-గోదావరి-కృష్ణ వరకూ కలిపే అవకాశం ఉంటుంది. తుంగభద్ర- శ్రీశైలం - నాగార్జునసాగర్ - ప్రకాశం బ్యారేజి, చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ వస్తే నాగార్జున సాగర్ లెఫ్ట్ మెయిన్ కెనాల్ పూర్తి అవుతుంది" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

రిజర్వాయర్ల అనుసంధానం..

"నాగార్జన సాగర్ నుంచి వెలుగొండ ఆయకట్టును కవర్ చేసి బనకచర్ల నుంచి నల్లమల టన్నల్ ద్వారా నీరు తీసుకెళ్లవచ్చు. దీనికి నదులు, రిజర్వాయర్‌లు అనుసంధానం చేయొచ్చు. ఈ ప్రాజెక్టు వల్ల 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాలు కొత్త ఆయకట్టు వస్తుంది. ఏపీ అంతా అనుసంధానం అవుతుంది. అందుకే ఈ ప్రాజెక్టును తెలుగుతల్లికి జలహరతి అంటున్నాం. గోదావరి నుంచి కృష్ణ నాగార్జున సాగర్ రైట్ మెయిన్ కెనాల్ బోల్లాపల్లి అక్కడి నుంచి బనకచర్ల పోలవరం డ్యాం నుంచి ప్రకాశం బ్యారేజ్ రైట్ మెయిన్ కెనాల్, తాటిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ వరుకు తీసుకెళ్తాం. 4వేల నుంచి 10 వేల క్యూసెక్కులు పేరలల్ కెనాల్‌గా ఇస్తాం అది కాస్ట్ ఎఫెక్టివ్‌తో ఉంటుంది. ఇది చేస్తే కృష్ణా తూర్పు, పశ్చిమ డెల్టాలతో అనుసంధానమై 2 టీఎంసీలు తీసుకెళ్లగలుగుతాం" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

వార్షిక నేర సమీక్షను విడుదల చేసిన విజయవాడ సీపీ.. ఏం చెప్పారంటే

### జలహారతి ప్రాజెక్టు ఏపీకి గేమ్ చేంజర్..

"తెలుగు తల్లికి జలహారతి ప్రాజెక్టు రూపకల్పన చేశాం. విజన్ 2047 డాక్యుమెంట్‌లో బాగంగా వాటర్ ప్రాజెక్టు ప్రొవిజన్ ఉంచాం. ఇది దాదాపు ప్రస్తుతానికి రూ. 80.112 కోట్లు వ్యయం అవుతుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే రాష్ట్రానికి గేమ్ చేంజర్ లాంటిది. రాష్ట్రానికి సాగునీరు...తాగునీరు..రాయలసీమ ప్రాంతాలకు పరిశ్రమలకు నీరు అందుతుంది. పవర్ పాయింట్ ద్వారా ప్రాజెక్ట్ గురించి సీఎం చంద్రబాబు వివరించారు. బావి తరాల కోసం ఈ ప్రాజెక్ట్ రూప కల్పన చేశాం. 5 కోట్ల ప్రజలు కూడా ఈ ప్రాజెక్ట్ గురించి ఆలోచించాలి. బనకచర్ల రాయల సీమకు గేట్ వే అవుతుంది... అక్కడి నుంచి అన్ని ప్రాంతాలు కనెక్టు చేయొచ్చు. ప్రతి ఐదేళ్లకు 40శాతం కాస్ట్ ఈ ప్రాజెక్టుకు ఖర్చు అవుతుంది. ఈ ప్రాజెక్టు ఇప్పుడు పూర్తిచేస్తే అనుకున్న ఆదాయం వస్తుంది ఆలస్యం అయితే ఖర్చు పెరుగుతుంది. ఈప్రాజెక్టులో లిఫ్టులు, టన్నల్, గ్రావీటీ ద్వారా నీటిని తరలిస్తాం. 3 టీఎంసీల నీటిని పోలవరం నుంచి తీసుకుని 1 టీఎంసీల వాడి రెండు టీఎంసీలు రాయలసీమకు పుష్ చేస్తాం. ఈ ప్రాజెక్టు చేయగలిగితే ఇండియాలోనే గొప్ప ఇరిగేషన్ ఇన్‌ఫ్రాస్టచ్చర్ వస్తుంది. రాయలసీమతో పాటు అన్నిప్రాంతాలు అభివృద్ధి జరుగుతుంది" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

గోదావరిలో 10శాతం మాత్రమే వినియోగం..

"సముద్రంలో కలిసే మొత్తం గోదావరిలో 10శాతం నీటిని మాత్రమే తీసుకుంటున్నాం. ఇది చరిత్ర తిరగ రాయబోయే ప్రాజెక్టు అందుకే దీనికి తెలుగుతల్లికి జలహరతి అన్నాం. ఇదిచేయడం ద్వారా రాబోయే తరాలకు నీటి సమస్య లేకుండా చేయొచ్చు. ఆర్థిక మంత్రిను కూడా కలిసి ఇంట్రా లింకింగ్ అని చెప్పాము వారు వర్కవుట్ చేస్తామన్నారు. హైబ్రిడ్ మాడల్‌లో పెట్టుకోవాలి... కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ప్రైవేటు నుంచి కూడా భాగస్వామ్యం చేస్తే మంచింది. ఈ ప్రాజెక్టును డబ్బులు ఉంటే మూడేళ్లలో పూర్తిచేయొచ్చు. ఇప్పుడు 50శాతం లిస్ట్ ఇరిగేషన్లు పనిచేయడం లేదు. రాజస్థాన్‌లో ప్రైవేటు మాడల్‌లో ఇలాంటి ప్రాజెక్టులు చేశారు. నిర్మాణం వాళ్లే చేస్తారు.. ప్రాజెక్టు మన పరిధిలో ఉంటుంది..వారికి డబ్బు చెల్లిస్తాం. దీనిలో కన్సూమర్‌పై ఎలాంటి భారం వేయం. అంతిమంగా నీటిని ఎలా వాడుకోవాలో ఇప్పుడు చూస్తున్నాం. నాలుగు వేల మెగావాట్లు మనం వాడితే పంప్ ఎనర్జీ ద్వారా పీక్ టైంలో విద్యుత్ వస్తుంది. విద్యుత్ విషయంలో యూనిట్ కాస్టును తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం. లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములు ఎన్సీఎల్టీకి వెళ్లింది. దేశంలో ఒక్క రాజస్థాన్‌లో మాత్రమే రూ. 25వేల కోట్లతో ఇంట్రాలింకింగ్ చేశారు. దేశంలో ఇంత లార్జ్ స్కేల్‌లో ఇంట్రాలింకింగ్ ఎక్కడా లేదు. ఇండియాలోనే రైతులకు అత్యధికంగా అప్పులు ఉన్న రాష్ట్రం ఏపీ. తెలుగు తల్లికి జలహరతి నా జీవితాశయం దాన్ని పూర్తిచేసి రాష్ట్రానికి అంకితం చేస్తున్నాం" అని

# హోంమంత్రి అనితతో ఎంపీ కేశినేని చిన్ని కీలక భేటీ..



మొదటి పేజి తరువాయి

అమరావతి డిసెంబరు 30 : హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఏపీ సచివాలయంలో ఇవాళ(సోమవారం) సమీక్ష సమావేశం జరిగింది. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి హోంమంత్రి సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన బకాయిలు, నిధుల గురించి ఈ సమావేశంలో చర్చించారు. పోలీస్, అగ్నిమాపక సేవలు, జైళ్లు, విపత్తునిర్వహణ, జిల్లా సైనిక సంక్షేమానికి సంబంధించిన కేంద్ర పథకాల నిధులు రాబట్టడంపైనా మాట్లాడారు. టెక్నాలజీ పెరుగుతూ నేర స్వరూపం మార్చుకుంటున్న నేపథ్యంలో పోలీసులకు తగిన శిక్షణ కేంద్రాల ఏర్పాటుపై సమాలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర హోం శాఖకు చెందిన పార్లమెంటరీ కమిటీలో సభ్యుడిగా ఎంపీ కేశినేని శివనాథ్ ఉన్నారు. పోలీస్, ఫైర్ సర్వీస్, జైళ్లు, డిజాస్టర్ మేనేజ్మెంట్, జిల్లా సైనిక్ వెల్ఫేర్‌కి రావాల్సిన పెండింగ్ నిధులపై చర్చించారు. ఈ సమీక్షకు హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి , ఐజీ విజయకుమార్, 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ, ఎస్పీ ఎస్ఐబీ, గీతాదేవి, జైళ్ల శాఖ అడిషనల్ ఎస్పీ రఘు, డీజీ ఫైర్ మాదిరెడ్డి ప్రతాప్, విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్, రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బ్రిగేడైర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

### ఆ సంస్థలు ఏపీకి రావాలి: ఎంపీ కేశినేని శివనాథ్

రాష్ట్రంలో పోలీస్ స్టేషన్‌లు, జైళ్ల అభివృద్ధి ఇంకా జరగాల్సి ఉందని..అలాగే రాష్ట్రానికి గ్రేహౌండ్స్, అప్పా సంస్థలు రావాల్సి ఉందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం నుంచి 118 సంస్థలు రావాల్సి ఉందని... ఈ అంశాలపై దృష్టి పెటామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న నిధులు, రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సిన కేంద్ర సంస్థలను తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. త్వరలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను హోం మంత్రి అనిత రాష్ట్ర పోలీసు అధికారులతో కలుస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్

# ఎప్పుడు బయటకు రావాలో కేసీఆర్‌కు తెలుసన్న కేటీఆర్

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, డిసెంబర్ 30:సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి స్పందించారు. కేవలం ప్రచారం కోసమే సీఎం రేవంత్ రెడ్డి సినిమా వాళ్ల గురించి మాట్లాడుతున్నారని ఆరోపించారు. హామీలు, సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారన్నారు. నిత్యం అటెన్షన్, డైవర్షన్ కోసమే సీఎం పాకులాడుతున్నారని విమర్శించారు. సినిమా వాళ్లతో రేవంత్ రెడ్డి సెటిల్ చేసుకున్నారని, అందుకే ఇప్పుడేమీ మాట్లాడటం లేదన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... గురుకులాల్లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలన్నారు. రైతన్నలు, నేతన్నల మరణాలపైనా సీఎం స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఏసీబీ నమోదు చేసిన కేసులో బలం లేదని తెలుసు

తనపై ఏసీబీ నమోదు చేసిన కేసులో బలం లేదని సీఎం రేవంత్ రెడ్డికి తెలుసన్నారు. బీఆర్ఎస్ క్యాడర్‌లో ఇప్పుడు విశ్వాసం, ఆత్మస్థైర్యం కనిపిస్తోందన్నారు. ప్రభుత్వం పెట్టిన కేసులకు భయపడేది లేదన్నారు. ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో తాను ఎక్కడా మాట మార్చలేదన్నారు. చెప్పినదానికే కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఈ-కార్ రేసు విషయంలో మంత్రి హోదాలోనే తానే డబ్బులు చెల్లించమన్నానని తెలిపారు. నిబంధనల ప్రకారం చెల్లింపులు జరగకుంటే ఈసీ, ఆర్బీఐ వద్దకు ప్రభుత్వం ఎందుకు వెళ్లలేదని నిలదీశారు. డబ్బులు ముట్టిన వారిపై కేసులు ఎందుకు పెట్టలేదో చెప్పాలన్నారు. ప్రభుత్వం కేసులతో భయపెట్టాలని చూస్తోందని, వాటిని ఎదుర్కొంటామన్నారు. ఈడీ నుంచి తనకు నోటీసు వచ్చిందన్నారు. ఈ విషయమై తాను కోర్టులో చెబుతానన్నారు. తన విషయంలో అత్యుత్సాహం కనిపిస్తోందన్నారు. తాను ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తున్నానన్నారు. కోర్టు చెబితే ఈడీ, ఏసీబీ ఇక ఏదీ ఉండదన్నారు.

ఎప్పుడు బయటకు రావాలో కేసీఆర్‌కు తెలుసు

ఎప్పుడు బయటకు రావాలో కేసీఆర్‌కు తెలుసని కేటీఆర్ అన్నారు. ఆయన 24 ఏళ్లు కష్టపడ్డారని, ప్రస్తుతం కాస్త విశ్రాంతి తీసుకుంటున్నారని చెప్పారు. 2025లో బీఆర్ఎస్ అధ్యక్షుడి ఎన్నిక, సంస్థాగత కమిటీని వేస్తామన్నారు. తెలంగాణ బిడ్డ పీవీ నర్సింహారావుపై కాంగ్రెస్ వివక్ష చూపుతోందని ఆరోపించారు. ఢిల్లీలో పీవీకి మెమోరియల్ కట్టాలని అసెంబ్లీలో తీర్మానం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ ఎంపీలు రక్షణ కవచంగా మారారని ఎద్దేవా చేశారు. అమృత్, సివిల్ సప్లై స్కాంలలో కేంద్రం ఎందుకు విచారణ జరపడం లేదని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుందని కేటీఆర్ ధీమాగా చెప్పారు. రైతు భరోసా ఇస్తామని ప్రచారం చేస్తున్నారని, కానీ ఈ సంక్రాంతికి కాంగ్రెస్ టోకరా ఇవ్వబోతుందన్నారు. రేవంత్

# రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదు..

మొదటి పేజి తరువాయి

బెజవాడకు మెట్రోహారం ..

నగరానికి మెట్రో స్టేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ముందుగా రెండు కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. ఒకటి గన్నవరం బస్టేషన్ నుంచి పీఎన్‌బీఎస్ వరకు, రెండోది పెనమలూరు సెంటర్ నుంచి పీఎన్‌బీఎస్ వరకు నిర్మిస్తారు. అయితే కారిడార్ -1లో గన్నవరం నుంచి రామవరప్పాడు రింగ్ వరకు వీఐపీ కారిడార్‌ను డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌గా నిర్మించనున్నారు. తర్వాతి దశలో రాజధాని అమరావతికి విస్తరించే కారిడార్-3ని నగరంలోని పీఎన్‌బీఎసకు అనుసంధానం చేయనున్నారు. విజయవాడ మెట్రో రైల్ స్టేషన్లు ఖరారయ్యాయి. తొలి దశలో గన్నవరం నుంచి ఏలూరు రోడ్డు మీదుగా పీఎన్‌బీఎస్ వరకు కారిడార్-1, పెనమలూరు సెంటర్ నుంచి పీఎన్‌బీఎస్ సెంటర్ వరకు కారిడార్-2ను చేపట్టబోతున్న సంగతి తెలిసిందే. ఈ రెండు కారిడార్లకు సంబంధించి మెట్రో రైళ్లలో ప్రయాణించటానికి వీలుగా మొత్తం 34 మెట్రో స్టేషన్లకు ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏపీఎంఆర్‌సీఎల్) ఖరారు చేసింది. ఇందులో కారిడార్ - 1లో 22 మెట్రో స్టేషన్లను ఖరారు చేయగా.. కారిడార్ - 2 లో 12 మెట్రో స్టేషన్లను ఖరారు చేసింది. కారిడార్ - 1 ఎన్‌హెచ్ - 16 మీదుగా వీఐపీ కారిడార్‌లో గన్నవరం నుంచి రామవరప్పాడు రింగ్ వరకు సాగుతుంది. అక్కడి నుంచి ఏలూరు రోడ్డు మీదుగా రైల్వేస్టేషన్, పీఎన్‌బీఎసకు చేరుకుంటుంది. ఈ కారిడార్‌లో గన్నవరం బస్టాండ్, గన్నవరం సెంటర్, యోగాశ్రమం, విజయవాడ ఎయిర్‌పోర్టు, కేసరపల్లి, వేల్పూరు, గూడవల్లి, శ్రీ చైతన్య కాలేజీ, నిడమానూరు రైల్వేస్టేషన్, నిడమానూరు, ఎనికేపాడు, ఎంబీటీ సెంటర్, ప్రసాదంపాడు, రామవరప్పాడు రింగ్, గుణదల, పడవలరేవు, మాచవరం డౌన్, సీతారామపురం సిగ్నల్, బీసెంట్ రోడ్డు, రైల్వేస్టేషన్ ఈస్ట్, రైల్వేస్టేషన్ సౌత్, పీఎన్‌బీఎస్ దగ్గర మెట్రో స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి. ఈ మెట్రో స్టేషన్లు పూర్తిగా ఎలివేటెడ్ విధానంలో ఉంటాయి. తొలిదశలో చేపట్టే మరో కారిడార్-2లో పెనమలూరు సెంటర్, పోరంకి, తాడిగడప, కానూరు సెంటర్, కృష్ణానగర్, అశోక్‌నగర్, ఆటోనగర్, బెంజ్‌సర్కిల్, టిక్కిల్ రోడ్, మునిసిపల్ స్టేడియం, విక్టోరియా జూబిలీ మ్యూజియం, పీఎన్‌బీఎస్ వద్ద ఈ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇవన్నీ బందరు రోడ్డు మధ్యభాగంలో ఎలివేటెడ్ విధానంలో ఏర్పాటు చేస్తారు. పండిట్ నెహ్రూ బస్టేషన్ వద్ద పీఎన్‌బీఎస్ తరహాలో ప్రధాన మెట్రోస్టేషన్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ ప్రధాన మెట్రో స్టేషన్ భవిష్యత్తులో అమరావతికి విస్తరించే మెట్రో కారిడార్ - 3 కు అనుసంధానంగా ఉంటుంది. ప్రధాన మెట్రో స్టేషన్‌ను ఎన్‌హెచ్ - 65 పై ఎలివేటెడ్ విధానంలో నిర్మిస్తారు. పీఎన్‌బీఎసలో కొంత మేర భూమిని ఇప్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని మెట్రో కార్పొరేషన్ కోరబోతోంది. కారిడార్ -1లో నిడమానూరు జంక్షన్ నుంచి రామవరప్పాడు రింగ్ రోడ్డు వరకు నాలుగున్నర కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ ఏర్పాటు కానుంది. నిడమానూరు జంక్షన్ నుంచి మహానాడు జంక్షన్ వరకు ఎన్‌హెచ్ నేతృత్వంలో 6.50 కిలోమీటర్ల ఫ్లై ఓవర్ మంజూరైన సంగతి తెలిసిందే. ఇదేమార్గంలో మెట్రో కారిడార్ రామవరప్పాడు రింగ్ వరకు వెళుతున్న నేపథ్యంలో ఇక్కడి వరకు దీన్ని డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్‌గా నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన డిజైన్‌ను కూడా మెట్రో రైల్ కార్పొరేషన్ చేపడుతోంది. కేవలం ఒక్క డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మాణానికే రూ. 1000 కోట్లు వ్యయం అవుతుందని తెలుస్తోంది.

## కొత్త సంవత్సరంలో కొత్త బాస్‌లు.. కమలం పార్టీలో నయా జోష్

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశ వ్యాప్తంగా తన బలాన్ని పెంచుకునేందుకు మరిన్ని ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యంగా ఇప్పటివరకు అధికారంలోకి రాని రాష్ట్రాల్లో ఎలాగైనా పాగా వేయాలనే లక్ష్యంతో పావులు కదుపుతోంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ ఇప్పటికీ తాను అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోతుంది. గతంతో పోలిస్తే కొన్ని దక్షిణాది రాష్ట్రాల్లో మెరుగ్గా ఉన్నా.. సొంతంగా బలపడే పరిస్థితి కనిపించడంలేదు. తెలంగాణలో బీజేపీకి మంచి అవకాశాలు ఉన్నా.. ఆ పార్టీ చేస్తున్న తప్పిదాలు, అంతర్గత కుమ్ములాటల కారణంగా అధికారంలోకి వచ్చే అవకాశాలను చేజార్చుకుంటోంది. కర్ణాటకలో బలంగా ఉన్న బీజేపీ, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో తన బలాన్ని పెంచుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. తెలంగాణలోని పట్టణ ప్రాంతాల్లో బలం ఉండగా.. గ్రామీణ ప్రాంతాల్లో బలపడేందుకు ఆ పార్టీ శ్రమిస్తోంది. రానున్న కొత్త సంవత్సరమైనా దక్షిణాది రాష్ట్రాల్లో బలపడేందుకు బీజేపీ ఎత్తులకు పై ఎత్తులు వేస్తోంది. కొత్త సంవత్సరం బీజేపీ జాతీయ అధ్యక్షుడితో పాటు వివిధ రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులను నియమించనున్నారు. కొత్త అధ్యక్షులు అయినా ఆ పార్టీ కేడర్‌లో నయా జోష్ నింపి.. పార్టీ బలాన్ని పెంచుతారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

జనవరిలో కొత్త అధ్యక్షులు..

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిచేసుకుని, బూత్ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు కమిటీల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించింది. ఇప్పటికే బూత్ స్థాయి కమిటీలను పూర్తిచేయగా, మండల, జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటుచేస్తున్నారు. జనవరి మొదటి వారంలో బీజేపీ వివిధ రాష్ట్రాలకు కొత్త అధ్యక్షులను నియమించనున్నారు. ఆ తర్వాత రాష్ట్ర అధ్యక్షుడు కొత్త రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేస్తారు. రాష్ట్ర అధ్యక్షుల నియామకం తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడిని నియమించనున్నారు. ఈసారి దక్షిణాది రాష్ట్రాల నుంచి దళిత సామాజిక వర్గానికి చెందిన నేతను బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఏఐసిసి అధ్యక్షుడిగా కర్ణాటకు చెందిన మల్లికార్జున్ ఖర్గే ఉన్నారు. ఆయన దళిత సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో.. బీజేపీ సైతం అదే సామాజిక వర్గానికి చెందిన నాయకుడిని అధ్యక్షుడిగా నియమిస్తే ఎలా ఉంటుందనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ, ఏపీకి కొత్త అధ్యక్షులను నియమించే ఛాన్స్ ఉండగా.. ఏపీకి తిరిగి పురంధేశ్వరిని నియమిస్తారనే ప్రచారం జరుగుతోంది. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారనేది ఉత్కంఠగా మారింది. బీసీ సామాజిక వర్గానికి అవకాశం ఇస్తారని చర్చ జరుగుతుండగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో ఎవరిని అదృష్టం వరిస్తుందనేది వేచి చూడాలి.

కేడర్‌లో జోష్ నింపుతారా..

తెలంగాణలో వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు హైదరాబాద్ మహా నగర పాలక సంస్థకు ఎన్నికలు జరగనున్నాయి. కొత్త సంవత్సరంలో తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడిని నియమించనున్నారు. గతంలో బండి సంజయ్‌ను అధ్యక్షుడిగా నియమించిన తర్వాత జరిగిన జీహెచ్ఎంసి ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటింది. బండి సంజయ్ కార్యకర్తల్లో జోష్ నింపడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో బలపర్చేందుకు కృషిచేశారు.

# గ్రామాలను కమ్మేసిన పొగ మంచు




తొండూరు (కదిలించే వార్త) డిసెంబర్ 30 : తొండూరు మండల గ్రామాలలో కొన్ని రోజులుగా మంచుదుప్పటి కమ్మేసింది. దీంతో వేకువన,పొద్దుకూకిన తర్వాత వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణిస్తున్నార్ను పొలాల్లో కూడా పొగమంచు కురుస్తుండడంతో కంది, శెనగ, చీనీ,రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పూత,పిందెలు రాలి పోతున్నాయని ఆవేదన చెందుతున్నారు. మంచుధాటికి అక్కడక్కడా చలిమంటలు వేసుకుని జనం సేదతీరుతున్నారు.

## కొత్త సంవత్సరం ఒక్కరోజు ముందే పింఛన్లను పంపిణీలు



పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 30 : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జనవరి ఒకటో తేదీకి ఒక్కరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ కూటం ప్రభుత్వం ఎప్పటికప్పుడు పింఛన్దారులకు శుభవార్తలు తెలుపుతోందని పురపాలక సిబ్బంది తెలిపారు.కోడి కూయకముందే వాలంటీరు ఇంటి వద్దకు వచ్చి పెన్షన్లు ఇచ్చేవారు అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దకే వచ్చి యధావిధిగా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం ఒక్క నెల కూడా డబ్బులు ఆపకుండా ఎప్పటికప్పుడు అర్హత కలిగిన పింఛన్దారులకు అందిస్తోందని, కొన్ని సందర్భాలలో ఒకటో తారీకు ఆదివారం రావడంతో కూటమి ప్రభుత్వం ఒక్కరోజు ముందుగానే పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుందని,2025 జనవరి ఒకటో తారీకు ముందు రోజు డిసెంబర్ 31 వ తారీకు పించన్దారులు ఇబ్బంది పడకుండా పింఛన్లు అందించడం జరుగుతుందని తెలిపారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రవణా నక్షత్ర ప్రత్యేక పూజలు



పులివెందుల(కదిలించే వార్త) డిసెంబర్ 30 : పులివెందుల పట్టణ పరిధిలో నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి దేవస్థానం నందు 2025 రెండవ తారీకు గురువారం శ్రావణ నక్షత్రానికి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తూ శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకట రమణ స్వామి దేవస్థానంలో 2-1-2025 గురువారం ఏడుకొండల స్వామి శ్రీ వేంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రము శ్రవణ నక్షత్రము (ప్రతి నెల ప్రతి మాసము శ్రవణ నక్షత్రము వచ్చును కాని ఈ మాసం లో వచ్చు శ్రవణ నక్షత్రము నిజ మాసం)కావున శ్రీవారి భక్తులకు ప్రతి ఒక్కరి కి తెలియచేయము ఏమనగా2-1-2025 గురువారం ఉదయం 5 గంటలకు శ్రీవారి కి లక్ష్య అర్చన చేసెదరు కావున భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని శ్రీవారి పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి వలెనని తెలియజేస్తూ, భక్తులకు ముఖ్యంగా తెలియజేయడమేమనగా ప్రతి ఒక్కరి కి స్వామి వారి చిన్న ప్రతిమ విగ్రహం ఇచ్చి పూజ చేయించెదరు దంపతులు కు మాత్రమే పూజలో పాల్గొనవలెను ఎటువంటి కట్టడి రశీదు లేదు తులసి .పూలు మాత్రమే తీసుకురావాలని తెలియజేశారు. పూజా కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు మీ పేరు ఆలయం వద్దకు వచ్చి నమోదు చేసుకోవాలని, పులివెందుల శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకట రమణ స్వామి దేవస్థానం ఆలయ తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమాలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.

# ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలి

**పరిసర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత**

**మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కమిషనర్ రాముడు**



పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 30 : పులివెందుల పట్టణ పరిధిలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ మరియు మహిళ మాటు వద్ద ఉన్నటువంటి తోపుడు బండి వ్యాపారస్తులు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కమిషనర్ రాముడు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం మహిళా మార్ట్ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద తోపుడుబండ్ల వ్యాపారస్తుల వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని పురపాలక దృష్టికి రావడంతో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ రాముడు, మాజీ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ,లు స్వయంగా ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించి, తోపుడుబండ్ల యజమానులతో వారు మాట్లాడుతూ ట్రాఫిక్ అంతరాయం కలవకుండా రోడ్డుకు అడ్డంగా తోపుడు బండ్లు పెట్టకుండా వ్యాపార సముదాయాలు నిర్వహించుకోవాలని సూచనలు సలహాలు అందిస్తూ, మీ మీ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్లపై ఎటువంటి చెత్త చెదారాలు పార వేయకుండా ఒక ట్రబ్బులో ఉంచుకుని మున్సిపాలిటీ వాహనాలకు అందించి స్వచ్ఛ మున్సిపాలిటీకి సహకరించాలని తోపుడుబండ్ల దుకాణ యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చిలమత్తూర్ మండలంలో ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం



చిలమత్తూర్ (కదిలించే వార్త) డిసెంబర్ 30 : చిలమత్తూర్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ పొట్టి శ్రీరాములు హై స్కూల్ లో ఎస్.ఎఫ్.ఐ ఆవిర్భావ సందర్భంగా జండా ఆవిష్కరణ చేయడం జరిగింది... ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ ఉపాధ్యక్షుడు సాయిరాం, మండల అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ 1970 కేరళ రాష్ట్ర రాజధాని త్రివేంద్రంలో అధ్యాయనం పోరాటం నినాదంతో డిసెంబర్29,30,31,వ తేదీలలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం,ఆశయాలతో అందరికీ ఉచితమైన విద్యని ప్రభుత్వాలు అందించాలని చదువుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్లతో ఏర్పడింది. ఆనాటి నుంచి నేటి వరకు అనేక నిర్బంధాలను కేసులను ఎదుర్కొని విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి ఎన్నో పోరాటాలు నిర్వహించింది అని అన్నారు రాబోయే రోజుల్లో కూడా ప్రభుత్వ విద్యను నిర్వర్యం చేస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా విద్యా ప్రవేటీకరణకు కార్పొరేటీకర్ణకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్షుడు జగదీష్, మండల ఉపాధ్యక్షుడు సాయిరాం, ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్ కుమార్, శ్రీహరి ,ప్రవీణ్ కుమార్, గౌతమ్, విద్యార్థులు పాల్గొన్నారు

# కేంద్రమంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలి



చిలమత్తూర్ (కదిలించే వార్త) డిసెంబర్ 30 : హిందూపురం నియోజకవర్గ చిలమత్తూర్ మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేశారు సిపిఐ జిల్లా అధ్యక్షుడు పిరంగి ప్రవీణ్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని పార్లమెంటు సాక్షిగా అవమాన పరచడం రాజ్యాంగాన్ని ,భారతదేశ ప్రజలను అవమాన పరచడమేనని అన్నారు.ఈ మాటల వెనుక రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా మరియు దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లు వెత్తుతాయని అదే విధంగా సుప్రీంకోర్టు అమిత్ షా పై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకొని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సిపిఐ ఫిరంగి ప్రవీణ్ కుమార్, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగంపై గౌరవం లేని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను తక్షణమే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి: సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున డిమాండ్




రాయదుర్గం ( కదిలించే వార్త )డిసెంబర్ 30 :భారత రాజ్యాంగం పట్ల మరియు భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల ఏమాత్రం గౌరవం లేకుండా రాజ్యసభలో అవమానకరమైన, అప్రతిష్టకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా మంత్రి పదవికి అనర్హుడని తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని అదే విధంగా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు భారత ప్రజానీకానికి తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మీ మల్లికార్జున డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి మొలకలమూరు రోడ్డు నందుగల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుండి పార్టీ నాయకులతో కలిసి కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ లక్ష్మీ బజార్ వరకు నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర పోరాటంలో ఏమాత్రం తన పాత్రలేని బిజెపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై ఇలాంటి అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. అంబేద్కర్ పై అమీషా చేసిన వ్యాఖ్యలపై ఇప్పటివరకు ప్రధాని మోడీ నోరు మెదపకుండా మాట్లాడటం అంటే అమిత్ షా మాటలను పరోక్షంగా సమర్థించినట్లేనని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగం ప్రకారం జరిగిన ఎన్నికల్లో ప్రజాప్రతినిధిగా ఎన్నికైనటువంటి ఇలాంటి బాధ్యత రాహిత్యమైన నాయకులు మన దేశాన్ని పరిపాలించడం దేశ ప్రజలు చేసుకున్నటువంటి దౌర్భాగ్యం అని మండిపడ్డారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాకలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్పందించకపోవడం శోచనీయమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తున్నారా లేక వ్యతిరేకిస్తున్నారో రాష్ట్ర ప్రజానీకానికి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. యావత్ భారతదేశం లో ఉన్నటువంటి ప్రజానీకం అందరూ పెద్ద ఎత్తున అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్న బిజెపి ప్రభుత్వం మాత్రమే ఈ వ్యాఖ్యలపై ఇప్పటివరకు స్పష్టత ఇవ్వకపోవడం లో ఆంచరమేమిటిని సిపిఎం ప్రశ్నిస్తున్నదని అన్నారు. కావున తక్షణమే దేశ ప్రధాని మోడీ స్పందించి బాధ్యత రహిత్యాయంగా రాజ్యసభలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అప్రతిష్టకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా పై తక్షణమే చర్యలు తీసుకొని ఆయనను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేస్తూ ఆయనతో తక్షణమే తన పదవికి రాజీనామా చేయించాలని లేనిపక్షంలో అమిత్ షా రాజీనామా చేసే వరకు ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నాగరాజు, ప్రాంతీయ కమిటీ సభ్యులు మధు తిమ్మరాజు అంజి నాగేంద్ర నాయక్ కృష్ణా నాయక్ తిప్పేస్వామి మరియు నాయకులు ఆంజనేయులు ఓబులేష్ బాబు హనుమంతు రమేష్ శంకర్ ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమీత్ షా చేసిన వ్యాఖ్యలపై సీపిఐ పార్టీగా రాయదుర్గం స్థానిక వినాయక సర్కిల్ లో నిరసన తెలియజేయడం జరిగింది

## సిపిఐ తాలుక కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ




రాయదుర్గం (కదిలించే వార్త )డిసెంబర్ 30. భారత రాజ్యాంగ నిర్మత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ దేశానికి ఒక దిక్సూచి ఆయన రాసిన రాజ్యాంగం వల్లే ఈరోజు దేశంలో ఉన్నటువంటి 140 కోట్ల మంది ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారు తిరుగుతున్నారు తమ హక్కులను అడుగుతున్నారు అన్యాయం జరిగినచోట వారు ఎదిరిస్తున్నారు దేశ ప్రధానమంత్రి కైనా సామాజిక ఒక వ్యక్తికైనా చట్టం ఒకేలాగా ఉండటం కేవలం రాజ్యాంగం వల్లనే ఏ ఒక్కరి కూడా అధికారం శాశ్వతం కాకుండా బడుగు బలహీన వర్గాల ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు ప్రజలు ఓటు ద్వారా సంపాదించుకునేలా ఉండాలని కింద స్థాయి ఉద్యోగి తప్పు చేస్తే పై స్థాయి వారు శిక్ష విధించేలాగా పై స్థాయి వారు తప్పు చేస్తే కిందిస్థాయి వారు శిక్షించేలాగా ఈ అధికారం ఎవరికి శాశ్వతం కాకుండా ప్రతి చట్టాన్ని ప్రతి హక్కును భద్రపరుస్తూ అతిపెద్ద రాజ్యాంగాన్ని నిర్మించిన గొప్ప వ్యక్తి మహనీయులు అయినా అంబేద్కర్ పై సాక్షత్తు పార్లమెంట్లో అంబేద్కర్ పేరు పలవడం కంటే దేవుడు పేరు పలవడం మేలు పుణ్యం వస్తుంది అనడం దేనికి సంకేతం అంటూ సిపిఐ పార్టీగా ప్రశ్నిస్తున్నాం అంబేద్కర్ ని అంటే భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమే పరోక్షంగా భారత రాజ్యాంగానికి తుట్లు పొడచడమే అంటూ ఆయన తీవ్రంగా మండిపడ్డారు ఈ దేశంలో భిన్న మతాలు భిన్న సంప్రదాయాలు ఉన్న సందర్భంలో ఎవరికి వారు నచ్చి జీవించేటువంటి హక్కులు ఉన్నాయి అందరు కూడా ఈ దేశంలో రాజ్యాంగం వల్లనే లబ్ధి పొందుతున్నారు స్వేచ్ఛగా జీవిస్తున్నారు అంటే అలాంటి మహనీయులు గొప్ప వ్యక్తులనీ పలకడం లో తప్పు ఎం ఉంది దేశంలోనే ప్రథమ ఒక ఉన్నతమైన పదవిలో ఉండి ఒక కేంద్ర హోం మంత్రి గా విధులు నిర్వహిస్తున్న మీరు ఇలా కించపరుస్తూ మాట్లాడడం సరైన పద్ధతి కాదు తెలియజేస్తున్నాం నిజంగా ఈ దేశం పట్ల ఈ దేశంలో ఉన్న ప్రజల పట్ల ఈ దేశంలో ఉన్న హక్కులను కాపాడే ఆలోచన నిజమైన చిత్తశుద్ధి ఉంటే బిజెపి కేంద్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర హోం మంత్రి పదవి నుంచి తొలగించాలని సిపిఐ పార్టీగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నం నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ పట్టణ కార్యదర్శి కొట్రేష్ ఏపీ రైతు సంఘం తాలుక అధ్యక్ష కార్యదర్శులు నర్సింహులు తిప్పేస్వామి సీపిఐ రాయదుర్గం హీరేహాళ్ మండలం కార్యదర్శులు దుర్గన్న హనుమంతు నాగిరెడ్డి తాలుక అధ్యక్షులు కుమార్ నాయకులు తేజ జూనైద్ అబ్బు పవన్ తదితరులు పాల్గొన్నారు

# కాపు కి తిరిగిఅవకాశం ఇస్తుందా

## ఒక సారీ పరిశీలిద్దాం



రాయదుర్గం (కదిలించే వార్త )డిసెంబర్ 30.రాబోయే జమిలి ఎన్నికల దృష్టిలో ఉంచుకొని మరియు నియోజకవర్గాల పునర్విభజన తర్వాత జిల్లాలో కేవలం మూడు చోట్ల మార్పులను చెప్పెట్టె అవకాశం ఉన్నట్లు విశ్వసనీయవర్గాల నుండి అందుతున్న సమాచారం గుంతకల్ ,అనంతపురం మరియు కళ్యాణదుర్గం

### రాయదుర్గం లో అవకాశం ఉంటుందా

రాయదుర్గం లో ఇప్పటికే పార్టీ అధినేత జగన్ నుండి మెట్టుకు హామీ లభించినట్టు మరియు జగన్ మద్దతు కూడా విశ్వసనీయత నేతగా ,వివాదాలేని నేతగా మరొకరి నియోజకవర్గంలో ఎలాంటి జోక్యం లేని మెట్టు గోవింద్ రెడ్డి వైపే మొగ్గ చూపుతున్నారు

### కాపు ధీమా ఏంటి మరియు వాస్తవమెంత

గతంలో కాపు దగ్గర బినామీలుగా ఉన్నవారు ,పార్టీలో ఉంటూ కాపుని పైకి లేపుతున్న వారి సమాచారం అధిష్టానం వద్ద ఉందని సమాచారం . పెద్దిరెడ్డి ఫామిలీ పై సామజిక మాధ్యమాల్లో మరియు కొంత మంది చేత అనుచిత వ్యాఖ్యలు చేయిస్తూ వర్గాలుగా మారుస్తున్న తీరు పై అధిష్టానం నిఘా ఉంచినట్లు సమాచారం ....

### కాపు పరిస్థితి ఎలా ఉండబోతుంది

గతంలో జిల్లాలో ఉన్న ఓ మాజీ నేతకు(జగన్ కి స సమీప బంధువు,అనంతపురం మాజీ శాసనసభ నేత ) ఉన్న పరిస్థితే అని నియోజకవర్గంలో ఆ మాజీ తో పోలుస్తున్నారు మరి మెట్టుని కాదని జగన్ సహాస్పెటమైన నిర్ణయం తీసుకుంటారనేది సుసాధ్యం అని పార్టీ వర్గాల నుండి వినిపిస్తున్న వినికిడి మరి కాపుకి రాజకీయ జీవితం రాబోయే ఎన్నికల్లో తేలిపోనుంది

# ఘనంగా ఎస్ఎఫ్ఐ 55 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




రాయదుర్గం (కదిలించే వార్త) డిసెంబర్ 30 : విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ 55 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగిశివ ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలో మోడల్ స్కూల్ సోమవారం ఘనంగా జరిగాయి. ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు ఆవుల మనోహర్ ఎస్ఎఫ్ఐ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షురాలు మనోహర్ మాజీ నాయకుడు కుమార్ నాయక్ మాట్లాడుతూ 55 ఏళ్లలో విద్యార్థి సమస్యల మీద అనుక్షణం పోరాటాలు ఎస్ఎఫ్ఐ చేస్తోందని తెలిపారు. విద్యార్థి ఉద్యమ పోరాటాలలో అనేకమంది ఎస్ఎఫ్ఐ నాయకులు అసువులు బాసారని తెలిపారు.



భారత రాజ్యాంగ విలువల ప్రకారం ప్రతి ఒక్కరికి విద్య అందే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం దేశంలో విద్య కాశాయికరణ, ప్రైవేటీకరణ జరుగుతోందని కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం విద్యా విధానాన్ని బ్రష్టు పట్టిస్తున్నాయని మండిపడ్డారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి ఉచితంగా విద్య అందించాల్సిన ప్రభుత్వాలు కార్పొరేటీకరణ ముసుగులో కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా పర్మిషన్లు ఇచ్చి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నాయన్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇది చాలదన్నట్టు అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని విద్యని వ్యాపారకేంద్రాలుగా మలుచుతున్నారని మండిపడ్డారు ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమం ప్రభుత్వాలకు పట్టడంలేదన్నారు. సంక్షేమ హాస్టళ్లలో కల్తీ మరియు నాణ్యత లేని ఆహారం విద్యార్థిలకు అందించి ఆరోగ్యాన్ని పణంగా పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి విద్య, నాణ్యమైన భోజన సదుపాయం కల్పించేంతవరకు ఎస్ఎఫ్ఐ అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ మహిళ నాయకులు పద్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి అశోక్ రెడ్డి వెంకటేశులు ఎస్ఎఫ్ఐ నాయకులు వలి అనిల్ గణేష్ భాను ప్రకాష్ దేవరాజ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గార్లదిన్నె మండల కేంద్రంలో మైనారిటీ , మోడల్ స్కూళ్లను

## ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



గార్లదిన్నె (కదిలించే వార్త) డిసెంబర్ 30 : మీ ఇంట్లో పిల్లలను ఇలాగే చూస్తారా! గత ప్రభుత్వం మైనార్టీ, మోడల్ స్కూల్ ను పట్టించుకున్న పాపాన పోలేదు విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించేందుకు కూటం ప్రభుత్వం కృషి చేస్తోంది ఉపాధ్యాయుల తీరు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సిబ్బంది తమకు ఇష్టం వచ్చినట్లు విద్యార్థులతో ప్రవర్తిస్తున్నారన్నారు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు, సిబ్బంది తీరు మార్చుకొని విద్యార్థుల మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు వెంటనే జిల్లా అధికారుల తో ఫోన్లో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే భరోసాని ఇచ్చారు అనంతరం విద్యార్థులతో కలిసి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి విద్యార్థుల సమస్యలు, భవనాలు వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులు ఈకేవైసీ చేయించుకోండి




చిలమత్తూర్ (కదిలించే వార్త) డిసెంబర్ 30 :చిలమత్తూరు మండలం కేంద్రంలోని సోమఘట్ట,కోడూరు మరియు చిలమత్తూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ బ్యాంకు నందు ఓటు హక్కు కలిగిన రైతులు సచివాలయాల వద్ద ఈకేవైసీ చేయించుకోవాలని అఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ వై. వన్నూరు స్వామి మరియు శ్రీ..అమర్నాథ్ ,చిలమత్తూరు మండలంలో ఉన్న సంఘం సీఈవోలు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యొక్క కంప్యూటరీకరణలో భాగంగా ఈకేవైసీ చేసుకుంటే ప్రభుత్వం అందించే ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్సు వడ్డీ రాయితీలు వర్తిస్తాయన్నారు. రైతులందరూ ఈ విషయాన్ని గమనించి ఆయా గ్రామ సచివాలయాలకు వెళ్లి తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.

# ప్రజా చైతన్యంతోనే బాల్య వివాహాల నిర్మూలన

## -సిడిపిఓ శ్రీదేవి




కూడేరు (కదిలించే వార్త) డిసెంబర్ 30 :ప్రజల్లో , ఆడ పిల్లల తల్లిదండ్రుల్లో చైతన్యం వచ్చినప్పుడే బాల్య వివాహాలను నిర్మూలించడానికి వీలవుతుందని ఉరవకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శ్రీదేవి పేర్కొన్నారు సోమవారం కూడేరులోని వెలుగు కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోరి వికాసం పై మండల స్థాయి శిక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే వెంటనే జిల్లా, మండల స్థాయి అధికారులకు సమాచారం ఇచ్చేలా ప్రజలను చైతన్యపరచాలని ఆమె సూచించారు. బాల్య వివాహాలతో బాలికల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తి ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆమె తెలియజేశారు ఎంపీడీవో కుళ్ళాయి స్వామి మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన కమిటీలో 11 మంది సభ్యులుగా ఉంటారు .వీరందరూ సమన్వయంతో పని చేస్తూ బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తర్వాత సిడిపిఓ బాల్య వివాహాలను నిర్మూలిస్తామని అధికారుల చేత ప్రతిజ్ఞ చేయించారు కార్యక్రమంలో సర్పంచ్ లలితమ్మ ,ఎంఈఓ మహమ్మద్ గౌస్ ,హెల్త్ సూపర్వైజర్లు యశోదమ్మ ,రవీంద్ర ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఝాన్సీ రాణి , అరుణ ,అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు ,మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగ పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు చర్యలు

## వ్యవసాయ అధికారి నాగలక్ష్మి



పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 30 :పులివెందుల మండలంలోని చిన్న రంగాపురం గ్రామంలో ఆహారం మరియు పోషకాల భద్రత మరియు పంట నూనెలు నూనె గింజలు జాతీయ యంత్రం 2024 25 వేరుశనగ పంటలో రెండు ఎకరాల్లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పులివెందుల మండలం జి నాగలక్ష్మి రైతులతో పాటు వేరుశనగ పంట లో రసం పీల్చే పురుగులను గమనించడం జరిగినది. రసం పీల్చే పురుగులు నివారణకు పసుపుపచ్చ పల్లాలు ఎకరానికి 25 చొప్పున పెట్టుకోవాలని దీనివలన రసం పిలిచే పురుగుల ఉధృతుని తగ్గించుకోవచ్చని తెలియజేయడం జరిగినది.అలాగే పసుపు పచ్చ పల్లా లను 25/ఎకరాకు పెట్టించడం జరిగినది.వేరు కుళ్ళు నివారణకు విత్తనం నాటుకుంటున్నాప్పుడే విత్తన శుద్ధి మంకో జెడ్ మూడు గ్రాములు లేదా టేబు కొనసాల్ ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్ మరియు ఐ సి ఆర్ పి మునిలక్ష్మి మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

# కూడేరులో సిపిఎం , సిపిఐ, దండోరా ,కాంగ్రెస్ నేతలు నిరసన



కూడేరు (కదిలించే వార్త) డిసెంబర్ 30 :సిపిఎం ,సిపిఐ ,దండోరా, కాంగ్రెస్ నేతలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం కూడేరులోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. తర్వాత నేతలు మాట్లాడారు. ప్రజా ప్రతినిధిగా ఉండి పార్లమెంటులో అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు .ఇప్పటికైనా అమిత్ షా భేషరుతుగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి .లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు కృష్ణమూర్తి , కరీం ,వెంకటేశులు, సిపిఐ నేతలు మల్లికార్జున , రమణ, దండోరా నేతలు రాజు, లక్ష్మన్న, కాంగ్రెస్ నేత నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం లేని బొకే వద్దు... ప్రాణం ఉన్న మొక్కే ముద్దు.

## జి.చిన్నయ్య , ఆర్.డి.ఓ.



పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 30 : "గ్రీట్ విత్ గ్రీన్" తో శుభాకాంక్షలు తెలుపుదాం.. ప్రాణం లేని బొకే వద్దు... ప్రాణం ఉన్న మొక్కే ముద్దు.. అని పులివెందుల ఆర్.డి.ఓ. జి.చిన్నయ్య పేర్కొన్నారు.నూతన సంవత్సరానికి సంబంధించి బొకేలు, గ్రీటింగ్ లు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం నిమిత్త మాత్రమేనని.. దానివల్ల అనవసరపు ఖర్చు, ప్రకృతి హితం కాదని, అదే పచ్చని మొక్కలు ఇవ్వడం ద్వారా ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని లిఆర్.డి.ఓ. జి.చిన్నయ్య పేర్కొన్నారు. జె.వి.వి. ఆధ్వర్యంలో పి.సనావుల్లా, జాతీయ సమాచార కార్యదర్శి, జన విజ్ఞాన వేదిక.. రూపొందిన లి"పచ్చదనంతో పలకరింపు"గ్రీట్ విత్ గ్రీన్ అనే పోస్టర్ లను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జె.వి.వి. తలపెట్టిన పచ్చదనంతో పలకరింపు, గ్రీట్ విత్ గ్రీన్ అనే కార్యక్రమం చాలా మంచి కార్యక్రమమని కొనియాడారు. బొకేలు, గ్రీటింగ్లు రెండు రోజుల్లో పాడైపోతాయని, స్వీట్ల వలన ఆరోగ్యం చెడిపోతుందన్నారు. అదే పచ్చటి మొక్కలైతే మనిషికి ఆరోగ్యాన్ని



కలిగించే ఆక్సి జన్ సరఫరా చేస్తుందన్నారు.పులివెందుల ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ.. పచ్చదనంతో పలకరించే సంస్కృతిని పాటించాలని... ప్రచారం చేయాలని.. ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో జల్లా శ్రీనివాస్, డి.ఎల్.డి.ఒ., జె.వి.వి.నాయకులు యస్.యం.డి. యూనస్ , మహ్మద్ ఇక్బాల్, నరసింహాలు, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలు చించిన వారిపై చర్యలు తీసుకోండి

## సిఐకి జేసిఎస్ కన్వీనర్ వినతి



పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 30 : రాష్ట్ర మాజీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 21 పుట్టినరోజు సందర్భంగా నూతన క్రిస్మస్ సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా పులివెందుల పట్టణంలో జెసిఎస్ కన్వీనర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ఏర్ప ఏర్పాటు చేశారు. క్రిస్మస్ పండగ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు పూలంగల్లు పాత బస్టాండు బోలె వాడి దగ్గర ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు కానీ ఈనెల 24 25 తేదీల్లో కొంతమంది వ్యక్తులు ఫ్లెక్సీలు చించి వేశారని సోమవారం సాయంత్రం పులివెందుల అర్బన్ సీఐ నరసింహులుకు జేసిఎస్ కన్వీనర్ కిషోర్ వినతిపత్రం సమర్పించారు మిక్సిచించిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు

# మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,(కదిలించే వార్త) డిసెంబర్ 30 : ఆకతాయిల ఆట కట్టించి, మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యమని షీ టీం సభ్యులు తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు షీ టీం ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ, మహిళలకు ఎదైనా సమస్య వస్తే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి, సంబంధిత విభాగాలకు సమాచార అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరీ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలంటే షీ టీం నెంబర్ 6303923700 ను సంప్రదించాలని, అదేవిధంగా అత్యవసర సమయంలో డల్ 100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు కానిస్టేబుల్ శ్రావణ్ కుమార్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, (కదిలించే వార్త) డిసెంబర్ 30 : సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు, రాష్ట్ర యువజన అధ్యక్షుడు అనపర్తి యువరాజ్ లు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల దీక్ష శిబిరాన్ని వారు సందర్శించి, వారు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ నేతృత్వంలో సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలపై పలువురు మంత్రులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి, విన్నవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధికార ప్రతినిధి కొండగొర్ల శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కామెర అనూష, రాష్ట్ర నాయకులు పెరుగు తిరుపతి, నస్పూర్ మండల అధ్యక్షుడు దుర్గం శివరాం, యువజన జిల్లా నాయకులు విగ్నేష్ లు పాల్గొన్నారు.

# సీనియర్ న్యాయవాది శేషాద్రి మృతికి కారకులైన అనంతపురం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ( సీ ఐ ) మరియు సిబ్బందిని వెంటనే విధుల నుండి తొలగించి కేసును సీ ఐ డీ కు అప్పగించాలి

## గౌని ప్రతాప్ రెడ్డి, న్యాయవాది, రాయదుర్గం నియోజకవర్గం బీ సీ వై పార్టీ ఇంచార్జ్, రాయదుర్గం రైతు రక్షణా వేదిక వ్యవస్థాపకులు



రాయదుర్గం(కదిలించే వార్త) డిసెంబర్ 30 :మొన్న రాత్రి అనంతపురం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ లోఅన్యాయంగా విచారణ పేరుతో ఒక సీనియర్ న్యాయవాది అయిన శేషాద్రిని పొట్టన పెట్టుకోవటం శోచనీయం, వారి మృత దేహానికి పోస్ట్ మార్టెమ్ కూడా జరుగకుండా చూడాలని శత విధాలుగా పోలీస్ లే ప్రయత్నం చేయడం అత్యంత దారుణం ఇది ప్రజా స్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదే. వేలాది మందికి న్యాయం చేకూర్చడానికి పరితపించే న్యాయవాదులకే ఇలాంటి పరిస్థితులు తలెత్తితే, ప్రజలలో పోలీసుల పట్ల న్యాయ వ్యవస్థ పట్ల ఎవగింపు కలుగుతుంది కాబట్టి, ఆ రోజు పోలీస్ స్టేషన్ లో జరిగిన ఒక్కొక్క విషయం అక్కడ ఉన్న సీ సీ టీవీ విజువల్స్ లో ఉంటాయి కాబట్టి వెనువెంటనే ఆ వీడియోలను సేకరించి భద్రపరిచి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కు అప్పగించాలని, అలాగే ఈ కేసును లోకల్ పోలీస్లు కాకుండా సీ ఐ డీ ద్వారా విచారిస్తేనే మరణించిన శేషాద్రి కాని, వారి కుటుంబానికి గాని న్యాయం జరుగుతుంది అని గౌని ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేయడం జరిగింది. అలాగే కడప జిల్లా లో కూడా సీనియర్ న్యాయవాది సుదర్శన్ రెడ్డి పై అక్కడి పోలీస్ ల ప్రవర్తన కూడా చాలా దారుణంగా ఉందని, ఇలాంటి దారుణాలు ముమ్ముందు న్యాయవాదుల పై జరగకుండా ఉండాలంటే న్యాయవాదుల సంరక్షణకై ప్రత్యేకంగా కొత్త చట్టాలు తీసుకొని రావాలని డిమాండ్ చేశారు, మన పొరుగునే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కర్ణాటక అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ని అమోదించడం వలన న్యాయవాదుల పై దౌర్జన్యాలను చాలా వరకు కంట్రోల్ చెయ్యగాలిగారని అందుకె ఇక్కడ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఏపీ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్ ను తక్షణమే అసెంబ్లీ లో ప్రవేశపెట్టి న్యాయవాదిలకు అండగా నిలబడాలని బీ సీ వై పార్టీ ఇంచార్జ్ గాను మరియు ఒక న్యాయవాది గాను డిమాండ్ చేయడం జరిగింది.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, (కదిలించే వార్త) డిసెంబర్ 30 :ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన



సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ లతో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికిని చెందిన కాల్వ సుగుణ పుట్టుకతో దివ్యాంగురాలిని అయిన తనకు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో ఇల్లు కట్టుకొని నివసిస్తున్నానని, కొంత మంది అకారణంగా దాడి చేసి కొట్టడం జరిగిందని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జాడి గంగాధర్ కడెం కెనాల్ జన్నారం మండలంలోని 22వ డిస్ట్రిబ్యూటరీ నుండి తిమ్మాపూర్, రాంపూర్ గ్రామాలకు వచ్చే నీరు సింగరాయిపేట చెరువులోనికి వెళ్లే తూమును పగలగొట్టి అక్రమంగా పైపు వేయడం వలన రాంపూర్, తిమ్మాపూర్ గ్రామం రైతుల పొలాలకు సాగునీరు అందడం లేదని అన్నారు, ఈ విషయమై తగు చర్యలు తీసుకొని రైతులకు సాగునీరు అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు పట్టణానికి చెందిన మహంకాళి అశోక్ పట్టణంలోని శ్రీ రాధాకృష్ణ గీతా అధ్యయన మండలి దేవాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖలో రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేశామని, ఈ ఆలయాన్ని రిజిస్ట్రేషన్ చేయించి దూప దీప నైవేద్యాలను చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం సింగపూర్ గ్రామానికి చెందిన గోలేటి సుమన్, గోలేటి మధులు గ్రామ శివారులోని తమ సొంత భూమి ఎస్.ఆర్.పి.-2, 2ఎ ఓపెన్ కాస్ట్ లో ఏర్పాటులో ముంపుకు గురైందని, ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆదివాసి నాయక్ కోడ్ సేవా సంఘం ప్రతినిధి ఎస్. రాజేష్ తన దరఖాస్తులో మందమర్రి మండల కేంద్రంలోని ఏజెన్సీ ప్రాంత పరిధిలో గల భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, ఈ విషయమై తగు విచారణ జరిపి కాపాడాలని కోరారు. మంచిర్యాల పట్టణానికి చెందిన తులా మధుసూదన్ రావు మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం తిలక్ నగర్ ప్రజలు తమ వాడలో రోడ్డును ఆక్రమించి గోడను నిర్మించారని, దీనితో రాకపోకలకు, అంబులెన్స్, ఫైర్ ఇంజన్ రావడానికి దారి లేదని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని రడగంబాలబస్తీకి చెందిన గంధం విజయ నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ది నేషనల్ అంబేద్కర్ సేన ప్రతినిధులు తమ దరఖాస్తులో మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు జరిపించాలని, మందమర్రిలో పత్తి కొనుగోలు కేంద్రం, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం గుల్లకోట గ్రామానికి చెందిన బిల్లం చంద్రలీల తనకు స్థలం ఉందని, ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇంటి పథకం కింద దరఖాస్తు చేసుకున్నానని, సర్వేలో తన వివరాలు తీసుకోలేదని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హద్దులు మీరి ప్రవర్తించవద్దు

## మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి



మందమర్రి, (కదిలించే వార్త) డిసెంబర్ 30 : నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాల నడుమ నిర్వహించుకోవాలని,హద్దులు మీరు ప్రవర్తించవద్దని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్(సిఐ) ఆఫ్ పోలీస్ కే శశిధర్ రెడ్డి సూచించారు. డిసెంబర్ 31 రాత్రి తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన భద్రత, ప్రమాద, నష్ట నివారణ చర్యలను సోమవారం ప్రకటనలో ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మందమర్రి సర్కిల్ పరిధిలోని మందమర్రి, కాసీపేట, రామకృష్ణాపూర్, దేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లు ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు, పిల్లలు త్వరగా ఇళ్లకు చేరుకోవాలని, రాత్రిపూట బయట తిరిగి అవస్థలు పడవద్దని సూచించారు. ఎవరన్నా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డివిజన్ వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించి, కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని, అదేవిధంగా హెల్మెట్ లేకుండా సైతం వాహనాలు నడుపరాదని సూచించారు. మైనర్ యువకులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, మైనర్ యువకులకు వారి తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వరాదని, పట్టుబడితే వాహనం ఇచ్చిన వారి మీద సైతం కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక శబ్దాలు చేస్తూ, అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదని, అది ప్రాణాలకే ప్రమాదమని సూచించారు. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదన్నారు. రోడ్లపై కేకులు కట్ చేయడం, టపాసులు పేల్చడం చేయరాదని, డిజే లు సైతం నిషేధించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే లు వాడినట్లయితే వాటిని సీజ్ చేసి, చట్టపోయిన చర్య తీసుకుంటామన్నారు. ఇండ్లల్లో వేడుకలు నిర్వహించుకునే వారు పక్కవారికి ఇబ్బంది కలిగించకూడదని తెలిపారు. రాత్రి సమయంలో త్రిపుల్ రైడింగ్, వాహనాల సైలెన్సర్ లను తీసివేసి, వాహనాలు నడుపుతూ, శబ్ద కాలుష్యం చేస్తూ, ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. రాత్రి ఒంటిగంట తర్వాత అనవసరంగా బయట వాహనాల మీద తిరిగితే, వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని, అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరు పోలీస్ శాఖ సహకరించి, ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాల్సిందిగా కోరారు.

# ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు డ్రెస్ కోడ్ అమలు అయ్యేనా

## డ్రెస్ కోడ్ అమల్లో అధికారులు నిర్లక్ష్యం

## ఎస్సికేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్



మందమర్రి,(కదిలించే వార్త) డిసెంబర్ 30 : సింగరేణి ఏరియా పరిధిలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఫ్రీ డ్రెస్ కోడ్ ఇవ్వాలని సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేసి, సంవత్సరం అవుతున్న, నేటి వరకు కార్మికులకు ఇప్పించాలసిన డ్రెస్ కోడ్ గాని, సేఫ్టీ పరికరాలు గాని ఇప్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫ్రీ డ్రెస్ కోడ్ ఉత్తర్వులు రాకముందు కార్మికులు డబ్బులు పెట్టి రెండు జతల డ్రెస్సులు, షూ,లు ఇతర సేఫ్టీ సామాగ్రి కాంట్రాక్టర్ వద్ద నుండి కొనుగోలు చేసేవారని, ఆ సమయంలో కార్మికుల దగ్గర డబ్బులు లేక ఇబ్బందులు పడి, విధులకు ఆలస్యం అయితే బై ఆర్డర్ అంటూ అధికారులు కార్మికుల మీద ఒత్తిడి తీసుకువచ్చి, అవసరమైతే విధులను సైతం ఆపండని బెదిరింపులకు పాల్పడ్డారని గుర్తు చేశారు. అదే అధికారులు నేడు డ్రెస్ కోడ్ కు సంబంధించి కాంట్రాక్టర్ కార్మికులకు ఇవ్వాలని యాజమాన్యం ఉత్తర్వులు ఇచ్చిన ఎందుకు అమలు చేయించడం లేదని, బై ఆర్డర్ వారికి ఎందుకు కాంట్రాక్టర్ కు పంపించడం లేదని ప్రశ్నించారు. కార్మికులైతే ఒకలాగా, కాంట్రాక్టర్ ఇవ్వాల్సి వస్తే మరోలాగా వ్యవహరించడం అధికారులకు ఎంతవరకు సమంజసమని, సరైన డ్రెస్ లేక, అవి కొనుక్కునే సోమత లేక, ఒకే డ్రెస్ తో అనేక ఇబ్బందులు పడుతూ, సేఫ్టీ విషయంలో సరైన పరికరాలు లేక, విధులలో ఉండగా దొంగలను ఎదుర్కోలేక, అనేక ఇబ్బందులు పడుతున్న అధికారుల దృష్టికి మాత్రం ఇది ఎందుకు కనబడడం లేదని ప్రశ్నించారు. విధులలో ఏదైన చిన్ని రిపోర్టు జరిగితే నెలల తరబడి విధులకు ఆపడంలో ఉన్న శ్రద్ధ, ఆ కార్మికులకు రావలసిన డ్రెస్ కోడ్ ఇప్పించడంలో ఎందుకు చూపించడం లేదన్నారు. అధికారులకు కాంట్రాక్టర్లు అంటే ఎందుకు అంత ప్రేమ అని, వర్షాకాలం రైన్ కోటు ఇవ్వాలని, చలికాలం గరం కోట్ ఇవ్వాలని యూనియన్ ఆధ్వర్యంలో అనేకమార్లు వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు మాత్రం ఇప్పించే ప్రయత్నం గానీ, కాంట్రాక్టర్లను మందలించే ప్రయత్నం గానీ చేయడంలో తత్సర్యం చేస్తున్నారని ఆరోపించారు. దీని మూలంగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. డివిజన్ పరిధిలో రెండు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల టెండర్లు కొనసాగుతున్నాయని అందులో ఒక టెండర్ ముగిసి కొత్త టెండర్ ప్రారంభమై నెలగడుస్తున్న ఇప్పటివరకు డ్రెస్ కోడ్ మాటే లేదని, ఇప్పుడు యధావిధిగా కొనసాగుతున్న టెండర్లో ఆ కార్మికులకు రావలసినవి పూర్తిస్థాయిలో ఇప్పియ్యలేదన్నారు. దీని మూలంగా కార్మికులు మానసికంగా ఎంతో ఇబ్బందులకు గురి అవుతున్నారో అధికారులు గుర్తించాలని సూచించారు. వెంటనే రెండు టెండర్లలో ఉన్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు రావలసిన డ్రెస్ కోడ్, సేఫ్టీ పరికరాలు పూర్తిస్థాయిలో అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

# ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలి



మందమర్రి, (కదిలించే వార్త) డిసెంబర్ 30 : ప్రతి ఒక్కరూ మహిళలను తప్పక గౌరవించాలని సోత్కు రత్న జానకి తెలిపారు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో భేటీ సమ్మన్, రెస్పెక్ట్ దగర్ల్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించగా, ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నాటి తరం కన్నా నేటితరం మహిళలకు అభివృద్ధి చాలా జరిగిందని వాళ్ళు ఆత్మస్థైర్యాన్ని కాదు ఆర్థికంగా సైతం నిలుదుకుంటూ స్వతంత్రంగా జీవిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్, డీన్ రవి కుమార్, సి బ్యాచ్ ఇంచార్జ్ సంపత్, ప్రైమరీ ఇంచార్జ్ సునీత, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ తిరుమల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## తహశీల్దార్ సతీష్



మందమర్రి, (కదిలించే వార్త) డిసెంబర్ 30 : రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల తహశీల్దార్ సతీష్ తెలిపారు. మండలంలోని పొన్నారం గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి, పౌర హక్కుల చట్టల ప్రాధాన్యతలను, ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలందరూ సోదర భావాన్ని కలిగి ఉంటూ, గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే సామరస్య వాతావరణంలో చర్చించి, పరిష్కరించుకోవాలన్నారు. ఆదిపత్య ధోరణి ఉండకూడదని, కులమతాలకు అతీతంగా, అందరు కలిసి జీవించి, అభివృద్ధిలో పొన్నారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దవార్ జె వెంకటేష్,విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎస్సీఓ దేవరాజ్, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి మెయిన్ రోడ్ కు వున్నా వ్యాపారస్తులు ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, నల్లబెల్లి సబ్ - ఇన్స్పెక్టర్ గోవర్ధన్ వ్యాపారస్తులకు సూచించారు.



నర్సంపేట (కదిలించే వార్త) డిసెంబర్ 30 : సీసీ కెమెరాలు ఉండటం వలన ఏలాంటి దొంగతనాలు జరగకుండా ముందు జాగ్రత్తగా షాపుల ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోమని సూచిస్తూ,మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు పాటించాలని,వ్యాపారస్తులతో ముచ్చటిస్తూ జరుగుతున్న డిజిటల్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొన్ని సూచనలు చేశారు.

## అరసవల్లి కాలినడకన వెళుతున్న భక్తులకు సంఘీభావం తెలిపిన ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్.



రణస్థలం (కదిలించే వార్త) డిసెంబర్ 30 : నగర సంకీర్తన దీక్షను ముగించుకొని శ్రీ సూర్యనారాయణస్వామి వారిని దర్శించుకొనేందుకు అరసవల్లి కాలినడకన వెళుతున్న లావేరు మండలం వెంకటాపురం, ఎల్ ఎన్ పురం, కొత్త కుంకాం, పాతకుంకాం గ్రామాలకు చెందిన భక్తులతో కొంత దూరం నడిచి సంఘీభావం తెలిపిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, మరియు ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వర రావు, మరియు ఎచ్చెర్ల జనసేన ఇన్చార్జి విష్వక్సేన, భక్తులు అభిమానులు సంఘీభావం తెలిపారు.

## రణస్థలంలో ఘనంగా సైన్స్ ఫెయిర్‌లి



రణస్థలం (కదిలించే వార్త) డిసెంబర్ 30 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమం రణస్థలం మండలంలో ఘనంగా రణస్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రదానోపాధ్యాయులు బి. రమణయ్య గారి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలం లో గల ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థి ప్రాజెక్టుల్లో కోస్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన లెంక పార్వతీ మరియు గ్రూప్ విభాగంలో రణస్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కి చెందిన జి . ఢిల్లీశ్వరి మరియు టీచర్ గ్రూప్ విభాగంలో శ్రీమతి వి . నిర్మల లు బహుమతులు పొందియున్నారు. ఈ కార్యక్రమంలో ఏం పి డి ఒ ఈశ్వర రావు, ఎ ఒ ధనుంజయ్, మండల విద్యాశాఖాధికారులు ఎ. త్రినాథరావు, శ్రీమతి బి.లావణ్య, రణస్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు బి .రమణయ్య, ఉపాద్యాయులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకలను ఆరోగ్యకరమైన వాతావరణంలో జరుపుకోండి... వన్ టౌన్, టూ టౌన్, రూరల్ సిఐ లు.

ధర్మవరం (కదిలించే వార్త) డిసెంబర్ 30 : 2025 నూతన సంవత్సరపు వేడుకలను ఆరోగ్యకరమైన వాతావరణంలో జరుపుకోవాలని వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ టూ టౌన్ సీఐ రెడ్డప్ప, రూరల్ పోలీస్ స్టేషన్ ప్రభాకర్ సంయుక్తంగా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగరాదని, ప్రస్తుతం పట్టణము గ్రామీణ ప్రాంతాలలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని తెలిపారు. ప్రజలందరూ పోలీస్ నిబంధనలను పాటించాలని, అదేవిధంగా పోలీసులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై ఎటువంటి వేడుకలకు అనుమతి లేదన్నారు. రాత్రి 10 గంటల తర్వాత పోలీసులు వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 వ తేదీ రాత్రి యువకులు మద్యం సేవించి వాహనాలను నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. మద్యం మత్తులో గ్రూపులుగా ఏర్పడి గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల్లో ప్రజలందరూ కూడా నియమ నిబంధనలు తప్పక పాటించాలని తెలిపారు. మద్యం దుకాణాలు రెస్టారెంట్లు నిర్ణీత సమయంలో మూసివేయాలని, బైక్ రేసులు డ్రైవింగ్, ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్స్ తీసివేసి అధిక శబ్దాలతో వాహనాలు నడపరాదని తెలిపారు. ఇలా చేయడం వల్ల అధిక శబ్దాలతో ప్రజా జీవనానికి భంగం కలిగే అవకాశం ఉందని, కావున వాటిని నిషేధించడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ కూడా నూతన సంవత్సర వేడుకలు తమ తమ ఇళ్లలోనే కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని, తల్లిదండ్రులు కూడా వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. డీజే, రికార్డింగ్ డ్యాన్సులకు అనుమతి లేదని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే పదివేల రూపాయలు జరిమానా లేదా ఆరు నెలలు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మైనర్లు వాహనాలు నడిపితే యజమానులపై కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఫంక్షన్ హాలులో వేడుకలకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. వేడుకల పేరుతో ప్రభుత్వ ఆస్తులకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. అదేవిధంగా శుభాకాంక్షలు పేరుతో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే జైలు శిక్ష తప్పదని తెలిపారు. కావున అందరూ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలు నిరాడంబరంగా జరుపు కోండి.

-ఎవరూ పూల బొకేలు, శాలువాలు, స్వీట్లు తీసుకురావద్దు.

-రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రజలకు పరిటాల శ్రీరామ్ సూచన



రాప్తాడు(కదిలించే వార్త) డిసెంబర్ 30 : 2025 నూతన సంవత్సర వేడుకలు నిరాడంబరంగా జరుపు కోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. రెండు నియోజకవర్గాల ప్రజలు నూతన సంవత్సరం వేళ ఫ్లవర్ బొకేలు, శాలువాలు, స్వీట్ బాక్సుల, కేకులు తీసుకురావద్దని.. వాటి స్థానంలో మొక్కలు, పిల్లలకు అవసరమైన నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేయాలని వారు సూచించారు. ఉదయం 9:30గంటల వరకు వెంకటాపురంలో అందుబాటులో ఉంటారని క్యాంప్ కార్యాలయ సిబ్బంది తెలిపారు. 11గంటల తర్వాత ఎమ్మెల్యే సునీత అనంతపురం క్యాంప్ కార్యాలయంలో, పరిటాల శ్రీరామ్ ధర్మవరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వెల్లడించారు. సాయంత్రం 6గంటల తర్వాత సునీత, శ్రీరామ్ ఇద్దరు ఒక శుభకార్యానికి హాజరవడానికి వెళ్తారని.. దీనిని రెండు నియోజకవర్గాల ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక,( పి జి ఆర్ ఎస్ )కు74 పిటీషన్లు.



అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 30 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పి జీ ఆర్ ఎస్ ) కార్యక్రమం సోమవారం రోజున,జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. పోలీస్ కానిస్టేబుళ్ల అభ్యర్థులకు ఈవెంట్స్ జరుగుతుండటంతో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆ ప్రక్రియను స్వీయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈనేపథ్యంలో ఎస్పీ,ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 74 పిటీషన్లు వచ్చాయి. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మహిళా పి.ఎస్ సి.ఐ వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి

### కమిషనరేట్ పరిధిలో స్పెషల్ డ్రంకన్ అండ్ డ్రైవ్ పరీక్షలు

### రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్ ఐజి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, (కదిలించే వార్త) డిసెంబర్ 30 : నూతన సంవత్సర వేడుకలను శాంతియుత వాతావరణంలో ఆనందోత్సవాల నడుమ నిర్వహించుకోవాలని,హద్దులు మీరు ప్రవర్తించవద్దని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి సూచించారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్లో కమిషనరేట్ పరిధికి సంబంధించిన అన్యువల్ క్రైమ్ ప్రెస్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024లో సంవత్సరంలో జరిగిన నేరాలు, నిందితులకు పడిన శిక్షలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, నేరాల నియంత్రణకు తీసుకున్న ప్రత్యేక చర్యలు తదితర అంశాలను వివరించారు. అనంతరం డిసెంబర్ 31 రాత్రి తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన భద్రత, ప్రమాద, నష్ట నివారణ చర్యలను సోమవారం ప్రకటనలో ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లు ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు, పిల్లలు త్వరగా ఇళ్లకు చేరుకోవాలని, రాత్రిపూట బయట తిరిగి అవస్థలు పడవద్దని సూచించారు. ఎవరన్నా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డివిజన్ వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించి, కేసులు నమోదు చేసి, బైండోవర్ జరుగుతుందని తెలిపారు. అధిక వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని, అదేవిధంగా హెల్మెట్ లేకుండా సైతం వాహనాలు నడుపరాదని సూచించారు. మైనర్ యువకులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం వల్ల సైతం ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, మైనర్ యువకులకు వారి తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వరాదని, పట్టుబడితే వాహనం ఇచ్చిన వారి మీద సైతం కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక శబ్దాలు చేస్తూ, అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదని, అది ప్రాణాలకే ప్రమాదమని సూచించారు. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదన్నారు. రోడ్లపై కేకులు కట్ చేయడం, టపాసులు పేల్చడం చేయరాదని, డిజే లు సైతం నిషేధించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే లు వాడినట్లయితే వాటిని సీజ్ చేసి, చట్టపోయిన చర్య తీసుకుంటామన్నారు. ఇండ్లల్లో వేడుకలు నిర్వహించుకునే వారు పక్కవారికి ఇబ్బంది కలిగించకూడదని తెలిపారు. రాత్రి సమయంలో త్రిపుల్ రైడింగ్, వాహనాల సైలెన్సర్ లను తీసివేసి, వాహనాలు నడుపుతూ, శబ్ద కాలుష్యం చేస్తూ, ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. రాత్రి ఒంటిగంట తర్వాత అనవసరంగా బయట వాహనాల మీద తిరిగితే, వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని, అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరు పోలీస్ శాఖ సహకరించి, ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాల్సిందిగా కోరారు. అన్యువల్ క్రైమ్ ప్రెస్ మీట్ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన్ ఐపిఎస్, మంచిర్యాల్ డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, గోదావరి ఏసీపి ఎం రమేష్, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్రావు, ఆర్ఐ లు దామోదర్, మల్లేష్ లు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఒకరికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,రూ.10 వేలు ఫైన్ విధింపు.

-ఈమేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి తీర్పు వెలువరింపు.

-దర్యాప్తు అధికారి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పీ.




అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 30 : బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని అనంతసాగర్ కాలనీకి చెందిన మరూరు రత్నమయ్య చాకలి, ఓ దారుణ హత్య కేసులో 5 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష, రూ. 10,000/- ఫైన్ విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జి .శ్రీనివాస్ సోమవారం తీర్పు వెలువరించారు. బుక్కరాయసముద్రం మండలం అనంతసాగర్ కాలనీకి చెందిన వినోద్ కుమార్ ను 14-04-2022 తేదీ రాత్రి అదే కాలనీకి చెందిన రత్నమయ్య కత్తి తో ఛాతిపై పొడిచి దారుణంగా హత్య చేశాడు. గతంలో వైన్ షాపుల వద్ద జరిగిన గొడవలను దృష్టిలో పెట్టుకోవడం మరియు వినోద్ కుమార్ ను చంపితే అతని సామాజిక వర్గంలో తానంటే భయం ఉండిపోతుందనే కారణాలతో దారుణంగా చంపాడు. ఈ హత్యా ఘటనపై బుక్కరాయసముద్రం పోలీసులు 15.4.2022 తేదీన కేసు .109/2022 నమోదు చేశారు. అప్పటి సీఐ డి.రాము దర్యాప్తు చేసి చార్జిషీటు దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున 8 మంది సాక్షులను విచారించగా మరూరు రత్నమయ్యపై నేరం ఋజువు కావడంతో అతనికి 5 సం, కఠిన కారాగార శిక్ష మరియు రూ. 10000/- ఫైన్ విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి,జి శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరపున రాచమల్లు హరినాథ్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసులో బలమైన సాక్ష్యాలు సేకరించి ముద్దాయికు శిక్ష పడేలా అప్పటి సీఐ డి. రాము కృషిచేశారు. కోర్టు మానిటరింగ్ సిస్టం సీఐ. వెంకటేష్ నాయక్,ఎ ఎస్ ఐ.ఎస్ .మల్లి రెడ్డి, కానిస్టేబుల్లు బి. రామమోహన్, ఎ,ప్రదీప్ కుమార్ , లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు సాక్షులను కోర్టుకు హాజరు పెట్టడంలో గట్టిగా కృషి చేశారు. వీరందర్నీ జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ అభినందించారు.

## తాడిపత్రిలో హెల్మెట్లు ఆవశ్యకతపై పోలీసులు బైకు ర్యాలీ.

-జిల్లా ఎస్పీ ఆదేశాలతో హెల్మెట్లు ధరించిన పోలీసులు/ ప్రజల బైకు ర్యాలీని ప్రారంభించిన తాడిపత్రి డీఎస్పీ.



తాడిపత్రి (కదిలించే వార్త) డిసెంబర్ 30 : తాడిపత్రి పట్టణంలో హెల్మెట్లు ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి పోలీసులు ప్రజలతో కలిసి ఈరోజు బైకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్,ఆదేశాలతో హెల్మెట్లు ధరించిన పోలీసుల బైకు ర్యాలీని తాడిపత్రి డీఎస్పీ రామకృష్ణుడు తాడిపత్రి రూరల్ పోలీసు స్టేషన్ వద్ద ప్రారంభించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... టూవీలర్ల రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది హెల్మెట్లు ధరించని వారు మృత్యువాత పడుతున్నారన్నారు. ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరే ముందు తమకంటూ ఒక కుటుంబం ఉందని... తమకి ఏమైనా ప్రమాదం/ హాని జరిగితే, కుటుంబం అంతా బాధపడాల్సి వస్తుందనే విషయాన్ని గుర్తు తెచ్చుకోవాలన్నారు. హెల్మెట్ ధరించిన సమయంలో ఏదైనా ప్రమాదం జరిగినా చిన్న చిన్న దెబ్బలు తగిలి ప్రాణాపాయం లేకుండా బయటపడవచ్చని తెలిపారు. ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా హెల్మెట్ ధరించీ సురక్షితంగా గమ్యం చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి నందలపాడు బ్రిడ్జి వరకు ...అక్కడినుంచి రూరల్ పోలీస్ స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తాడిపత్రి రూరల్ శివ గంగాధర్ రెడ్డి, తాడిపత్రి రూరల్ ఎస్ ఐ,కాటయ్య, తాడిపత్రి టౌన్ ఎస్ ఐ,గౌస్, పెద్ద పప్పూర్ ఎస్ ఐ,నాగేంద్ర ప్రసాద్ మరియు తాడిపత్రి సబ్ డివిజన్ సిబ్బంది మరియు తాడిపత్రి ప్రజలు పాల్గొన్నారు.






## ప్రవీణ్‌సాయి మృతికి అనంత సంతాపం.

నివాళి అర్పించిన అనంత వెంకటరామిరెడ్డి

కుటుంబ సభ్యులకు మనోధైర్యం.



అనంతపురము, (కదిలించే వార్త) డిసెంబర్ 30 : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా సోషల్ మీడియా మాజీ కన్వీనర్ ప్రవీణ్‌సాయి విట్టల్ మరణంపై వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని తెలిపారు. ఆదివారం రాత్రి గుండెపోటుతో ప్రవీణ్ సాయి మరణించగా సోమవారం ఉదయం శారదానగర్‌లో ఆయన పార్థివదేహానికి అనంత వెంకటరామిరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైసీపీ ఆవిర్భావం నుంచి ప్రవీణ్ సాయి సోషల్ మీడియాలో ఎంతో చురుగ్గా పని చేశారని అనంత తెలిపారు. ఆయన హఠాన్మరణాన్ని నమ్మలేకపోతున్నానని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓ మంచి నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.



## ఉచితంగా టీడీపి సభ్యత్వ నమోదులు.





అనంతపురం(కదిలించే వార్త) డిసెంబర్ 30 : అనంతపురంఅర్బన్ 13 డివిజన్ లో ప్రజలకి ఉచితంగా టీడీపి సభ్యత్వం చేయడం జరిగింది. ఇంక అన్ని వార్డ్లో కూడా టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయలని మన వంతుకృషిచేద్దాం అని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు లక్ష్మీనాయిడమ్మ తెలిపారు.

## అనంతపురం జిల్లాలో పేకాట, మట్కా తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు.

-గతవారం రోజుల్లో జిల్లా పోలీసుల, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహణ.



అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 30 : జిల్లా ఎస్పీ పి.జగదీష్,ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది గత వారం రోజులలో పేకాట, మట్కా, తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకున్నారు. పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 16 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 94 మందిని అరెస్టు చేసి రూ. 2,58,840/- నగదు సీజ్ చేశారు. మట్కాకు సంబంధించి 4 కేసులు నమోదు చేసి 8 మందిని అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 41,360/- ల నగదు స్వాధీనం చేసుకున్నారు. -హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 4,451 కేసులు నమోదు చేశారు. రూ. 10,60,055/- లు ఫైన్స్ వేశారు. -బహిరంగప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 310 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 93 కేసులు నమోదు చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలు, మహిళా రక్షణ చట్టాలు, భద్రత, రోడ్డు సేఫ్టీ, తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆటోల ఓవర్లోడింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అప్రమత్తం చేశారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు నిర్వహించారు జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాత్రి వేళ జిల్లాలో కొనసాగుతోన్న గస్తీ....బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చేపట్టిన పోలీసులు.

## రహదారులే గ్రామీణ అభివృద్ధికి చిహ్నాలు

చంద్రన్న పాలనలో అభివృద్ధి పరుగులు ఏళ్ల నరకయాత్ర నుండి విముక్తి..

నిర్మాణం జరుగుతున్న మరియు అద్వానంగా ఉన్న రోడ్లు ను పరిశీలించిన మంత్రి సవితమ్మ





పెనుగొండ (కదిలించే వార్త) డిసెంబర్ 30 : రహదారులు గ్రామీణ అభివృద్ధికి చిహ్నాలని ఎన్నో సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోని గ్రామీణ రహదాలను పరిశీలించిన మంత్రి సవిత . సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం నాగులూరు గ్రామంలో చెరువు కట్ట వద్ద నుండి చెన్నాపురం





క్రాస్ రోడ్ వరకు 75 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పరిశీలించిన మంత్రి సవితమ్మ రొద్దం మండలం నల్లూరు గ్రామం నుండి దండేపల్లి క్రాస్ వరకు 1 కోటి 18 లక్షల రూపాయల నిధులతో నిర్మించబోయే బీటీ రోడ్ ను పరిశీలించారు. అదేవిధంగా రొద్దం మండలం పెద్దగువ్వలపల్లి గ్రామం నుండి చెరుకూరు గ్రామం వరకు 75 లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులను పరిశీలించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఈ సందర్భంగా రోడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను , కాంట్రాక్టర్లను ఆదేశించిన మంత్రి సవితమ్మ ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నారాయణ రావు వైకుంట సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండవీటి సుధాకర్ నాయుడు



అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 30 : ఉమ్మడి అనంతపురము జిల్లా పార్టీ జోనల్ ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర తండ్రి స్వర్గీయ నారాయణ రావు వైకుంట సమారాధన సందర్భంగా పుట్టపర్తిలోని పెద్ద వెంకమరాజు కళ్యాణమండపంలో వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి, పూలమాల వేసి నివాళులర్పించిన ఆనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండవీటి సుధాకర్ నాయుడుబీ పార్లమెంటు మీడియా ఇంచార్జ్ కూచి హరి, , పొట్లూరి హరికృష్ణ, తదితరులు.

## రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ( ఆర్ పి ఎస్ )గ్రేటర్ రాయలసీమ కన్వీనర్ గా

-డేరంగుల ముత్యాలు, న్యాయవాది నియామకం..



అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 30: రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రభుత్వ రంగంను కాపాడు కోవడానికి,రాష్ట్రంలో ఖాళీగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ జరగాలి అన్న, చట్టసభ లలో బీసీ,లకు, మైనార్టీ లకు రిజర్వేషన్లు అమలు కావాలన్న, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడు కోవాలి అన్న, నాణ్యమైన విద్య, వైద్యం ప్రజలకు దక్కాలి అన్న,ఉద్యమాలే శరణ్యము అని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ( ఆర్ పి ఎస్ ) వ్యవస్థాపకులు

**డా. పోతుల నాగరాజు ఈ నియమాలు చేపట్టడం జరిగింది.**

ముక్యంగా ఉద్యమం గ్రేటర్ రాయలసీమ జిల్లా ల పరిధిలో బలంగా చేపట్ట వలసిన అవసరం ఎంతైనా ఉంది అని బావించి, ఉద్యమంను ముందుకు నడిపించే కార్యక్రమంలో భాగంగాణే తిరుపతి జిల్లా కు చెందిన ప్రముఖ న్యాయవాది, బహుజన ఉద్యమ నాయకులు డేరంగుల ముత్యాలు గారిని కన్వీనర్ గా నియమించడము జరిగింది. ఈ సందర్బంగా రాయలసీమ జిల్లాల ప్రతినిధులు ముత్యాలు ని అభినందించడము జరిగింది.

## వైఎస్ఆర్ పార్టీ నూతన మండల కన్వీనర్ గా.. బ్రహ్మానంద రెడ్డి



కనేకల్,(కదిలించే వార్త) డిసెంబర్ 30: కనేకల్ మండలం లో గత కొన్ని నెలలుగా వైఎస్ఆర్ పార్టీ కి మండల కన్వీనర్ ఎవరు అనేది సస్పెన్స్ గా ఉండేది, ఇంతకుముందు కనేకల్ మండల కన్వీనర్ గా ఆలూరు చిక్కన్న ఉండేవారు, అతను రాజీనామా చేయడంతో ఆస్థానంలో మండల కన్వీనర్ ఎవరు అని సమస్య వైఎస్ఆర్ పార్టీకి తలనొప్పిగా మారినది. వారి పేర్లు విరి పేర్లు అని ఊహాగానాలు వచ్చేవి.చివరకు ఆ చిక్కుముడి కి సోమవారం రోజున తెరపడినది. రాయదుర్గంలోని వైఎస్ఆర్ పార్టీ నాయకులు అయినా మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో వైస్ ఆర్ పార్టీ వారందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల కన్వీనర్ గా మాల్యం బ్రహ్మానందరెడ్డి ని నిర్వహించారు మరియు ఉడేగోళం వేమన్న గోపులాపురం కృష్ణారెడ్డి, ని ఈ ముగ్గరిని వైఎస్ఆర్ పార్టీ వారు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఈ నెల 31న,సామాజిక పెన్షన్ల పంపిణీ

-2,64,629మందికి రూ -114.46కోట్లు పంపిణీ

-ఒక రోజు ముందే జనవరి నెల పెన్షన్లు.

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి,(కదిలించే వార్త) డిసెంబర్ 30: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పించను జనవరి నెల పింఛను చెల్లింపులు జనవరి 1వ తేది నూతన ఆంగ్ల సంవత్సరం తొలిరోజు కావడం వలన రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకుడిసెంబర్ 31 వ తేదీ మంగళవారం ఉదయం 6.00 గంటల నుంచి పెన్షన్ పంపిణీ ప్రారంభమవునని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. సోమవారం పిజిఆర్ఎస్ లో వినతులను స్వీకరించే ముందు అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూడిసెంబర్ 31వ తేదీన ఫించన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి 02.01.2025 తేదీన పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు. జిల్లాలో జనవరి నెలలో 2,64,629 మంది ఫించన్ దారులకు 114.46 కోట్ల రూపాయిలు పంపిణీ చేయవలసి ఉండగా 31వ తేదిన 100 శాతం ఫించన్లు పంపిణీచేయాలని దానికి అను గునంగా అధికారులు అందరూ చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో జనవరి నెల ఫించన్లు ఒక రోజు ముందుగా 31న ఇస్తున్న విషయాన్ని ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగాతెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన 5,700 మంది సిబ్బంది తప్పకుండా ఆరోజు ఉదయం 6 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఫించన్ పంపిణీ దారులకు మొదటి 4 గంటలలోపు పంపిణీ పూర్తిచేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని, ఎక్కడైనా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ఈ నెలలో గత రెండు నెలలలో వివిధ కారణంలతో ఫించన్ తీసుకొని వారికి ఈ నెల 3 నెలలు మొత్తం పంపిణీ చేయబడునన్నారు. అలాగే నవంబర్ 2024 నెలలో జీవిత భాగస్వామి మరణించిన వారికి 236 మందికి ఈ నెలలో కొత్తగా ఫించన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. కావున కమిషనర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ్ సారధి, ఉమ్మడి జిల్లాల జెడ్పి డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్య డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కోవెలమూడి నారాయణరావుకి ఎమ్మెల్యే పరిటాల సునీత ఘనంగా నివాళులు.

-ప్రశాంతి నిలయంలో జరిగిన సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత

-కోవెలమూడి రవీంద్ర (నాని)కి ప్రగాఢ సానుభూతి తెలిపిన సునీత.



రాప్తాడు (కదిలించే వార్త) డిసెంబర్ 30: శ్రీ సత్యసాయి బాబా సేవా సంస్థల జాతీయ అధ్యక్షులు కోవెలమూడి నారాయణ రావు, చిత్రపటానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఘనంగా నివాళులర్పించారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో జరిగిన కోవెలమూడి నారాయణ రావు వైకుంఠ సమారాధన, సంస్మరణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నారాయణరావు కుమారుడు టీడీపీ జోనల్ ఇంఛార్జి కోవెలమూడి రవీంద్ర(నాని)ని కలిశారు. ఆయనకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీ సత్యసాయి బాబా సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడిగా ఆయన విశేష సేవలందించారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత కోరుకున్నారు....



## కేంద్ర హెూమంత్రిని తొలగించాలని ఆత్మకూరులో సిపిఐ నిరసన ర్యాలీ




ఆత్మకూరు (కదిలించే వార్త) డిసెంబర్ 30: ఆత్మకూరు లో సిపిఐ ఆధ్వర్యంలో మైన్ సర్కిల్ లో కేంద్ర హెూమ్ మంత్రిని పదవి నుంచి తొలగించాలని ర్యాలీ, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సిపిఐ మండల కార్యదర్శులు సనప నీళ్లు పాల రామకృష్ణ బండారు శివ లు మాట్లాడుతూ దేశం లోని భూమి మీద జీవనం ఉన్న ప్రతి జీవికి సమాన హక్కులు కల్పిస్తూ రాజ్యాంగం సృష్టించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని పార్లమెంటు సమావేశాలలో హెూం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేశారని దీనిని గర్హిస్తున్నామన్నారు. ఆయనకు దేవునిపై భక్తి ఉంటే అది వారి వ్యక్తిగతం,నిజంగా దేవుడు వల్ల న్యాయం జరిగితే న్యాయస్థానాలే ఉండేవి కావు. అప్పట్లో స్త్రీలకు సమాన హక్కులు కల్పించే బిల్లు పార్లమెంట్లో పాస్ కాకపోవడంతో నిరసనగా అంబేద్కర్ క్యాబినెట్ పదవికి రాజీనామా చేశారు. అలాగే గాంధీ పన్నులు (ట్యాక్స్) ఎవరైతే కడతారో వారికి మాత్రమే ఓటు హక్కు ఇవ్వాలంటే , నెహ్రూ రాజు కుటుంబీకులకు మరియు 100 ఎకరాల భూమున్న వారికి మాత్రమే ఓటు హక్కు ఇవ్వాలన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ డిగ్రీ చదివిన వారికి మాత్రమే ఓటు హక్కు ఇవ్వాలి అని చెప్తే అంబేద్కర్ మాత్రం హిందువు, క్రిస్టియన్, ముస్లిం అని కాదు, 18 ఏళ్ల వయసు నిండిన వారి నుంచి వయోవృద్ధుల వరకు ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఆయన కల్పించిన ఓటు హక్కుతోనే మీరు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైనారు. ఆయన ఇచ్చిన రాజ్యాంగం గ్రంథం పై ప్రమాణం చేసి మంత్రివి అయినారు. ఆయన ఇచ్చిన ఓటు హక్కుతో మంత్రి అయిన మీరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పదే పదే మననం చేసుకునే బదులు దేవున్ని మననం చేసుకుంటే ఏడు జన్మలకు సరిపడా పుణ్యం వస్తుందని అంబేద్కర్ ను అవమానించినందుకు భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల రైతుసంఘం కార్యదర్శి బి రామాంజనేయులు, మహిళా సమైక్య మండల నాయకురాలు సరస్వతి, సిపిఐ నాయకులు గోవిందు, కృష్ణమూర్తి, తులసి నాయక్, గోపాల్ నాయక్, నాగరాజు నాయక్, తులసి నాయక్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికపరమైనవి తప్ప మిగిలిన వినతులన్నిటికీ సరైన పరిష్కారం చూపాలి.

-వినతులకు పరిష్కారం పంపే ముందు పిటిషనర్ తో మాట్లాడాలి.

అర్జీదారులకోసం ప్రత్యేక సౌకర్యాలు

-పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీలు 228

-జిల్లా కలెక్టర్, టిఎస్ చేతన్



పుట్టపర్తి, (కదిలించే వార్త) డిసెంబర్ 30: ఆర్థికపరమైన , కోర్ట్ కేసులకు సంబంధించిన వినతులకు తప్ప మిగిలిన అన్ని వినతులకు సరైన పరిష్కారాన్ని చూపాలని, ప్రతి వినతికి నాణ్యమైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులకు ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఆర్ ఓ విజయ సారధి, ఉమ్మడి జిల్లాల జడ్పీ డిప్యూటీ వెంకటసుబ్బయ్య, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు ఈరోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీలు 228 ప్రజల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ వినతులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నివ్వడమే కాకుండా ప్రతి వినతిని కూలంకుషంగా పరిశీలిస్తోందని, వినతుల పరిష్కారం లో అధికారులు నిర్లక్ష్యంగా ఉంటె చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేసారు. సోమవారం పిజిఆర్ఎస్ లో వినతులను స్వీకరించే ముందు అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామాల్లో పర్యటించేటప్పుడు ఆ గ్రామాలకు సంబంధించిన పిజిఆర్ఎస్ వినతులను కూడా తీసుకొని వస్తారని, ఎలాంటి పరిష్కారం జరిగిందోనని అర్జీదారులతో కూడా మాట్లాడతారని , నిర్లక్ష్యంగా సమాధానాలు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి తెలిపినట్లు కలెక్టర్ వివరించారు. దీనిని బట్టి పిజిఆర్ఎస్ వినతులకు ప్రభుత్వం ఎంత ప్రధాన్యతనిస్తుందో అధికారులు గుర్తించాలన్నారు. వినతులకు సరైన , నాణ్యమైన సమాధానాలు రాయాలని, సమాధానం పంపే ముందు అర్జీదారుతో మాట్లాడాలని, అర్జీదారు సంతృప్తి చెందినట్లు సమాధానం ఉండాలని తెలిపారు. పని జరిగిన తర్వాతనే అర్జీ ను డిస్పోజ్ చేయాలనీ, తప్పుడు ఎండార్స్మెంట్ వేసినా, తప్పుడు ఫోన్ నెంబర్లను ఇచ్చినా , సంబంధం లేని సమాధానాలు ఇచ్చినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. హౌస్ ఓల్డ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..

### -అర్జీదారులకోసం ప్రత్యేక సౌకర్యాలు :

కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ లో అర్జీలను అందజేయడానికి వచ్చే వారి కోసం సోమవారం ప్రత్యేకంగా కుర్చీలను ఏర్పాటు చేసారు. డివిజనల్ వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. అర్జీ దారులను గౌరవించాలని, వారికీ తాగు నీరు, కుర్చీలు , షెల్టర్ వంటివి సమకూర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేసించి యున్నారని, వారి ఆదేశాల మేరకు అర్జీదరుల కోసం ప్రత్యేకంగా కుర్చీలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.అంతకు ముందు జె.సి సేతు మాధవన్ మాట్లాడుతూ రీ ఓపెన్ కేసుల విషయం లో రీ ఓపెన్ అవడానికి గల కారణాలను రాయాలని తెలిపారు. రీ ఓపెన్ అయిన వాటికీ కూడా సంతృప్తి చెందని సమాధానాలు ఇస్తున్నారని, అధికారులు ఈ విషయం లో జాగ్రత్త గా వ్యవహరించాలని ఆదేశించారు.

### పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వచ్చిన వినతలు.

1. పెనుగొండ మండలం మునుమడుగు గ్రామం పొలం సర్వేనెంబర్ 8/5 విస్తీర్ణం మొత్తం 24.12 సెంట్లు భూమి ఉన్నది. నా భూమిని 1, అడంగల్, విచారణ జరిపి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని వినతులు అందజేశారు. 2. గోరంట్ల మండలం కమ్మవారి పల్లి రెవెన్యూ పొలంలో సర్వే నంబర్ 46-3,46-2,47-1 ఈ మూడు సర్వే నెంబర్లు మా తాతల కాలం నుంచి 9 ఎకరాల భూమి హక్కుగా ఉన్నది. ప్రస్తుతం అడంగల్ నందు వేరే వారి పేర్లు కలవు. కావున మా భూమిని సక్రంగా సర్వే చేయించి భూమికి సంబంధించిన స్కెచ్చు అందజేయగలరు అని వినతుల అందజేశారు ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, డిడబ్ల్యూఎంఏ పీడీ, విజయప్రసాద్, ఏపీఎంఐపీ,పీడీ,సుదర్శన్, ల్యాండ్ సర్వే ఎ డి,విజయశాంతి భాయ్ , ఎల్ డి ఎం, రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, శివ రంగ ప్రసాద్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, డిఎం అండ్ హెచ్ ఓ, సైరాజ్ బేగం, ఐసిడిఎస్ అధికారి, వరలక్ష్మి పశుసంవర్ధక శాఖ జెడి శుభ దాస్,డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, డీఈఓ , కృష్ణప్ప, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ అశ్వత్ నాయక్, సివిల్ సప్లై అధికారులు వంశీ కృష్ణారెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, మైనింగ్ అధికారి ,వ్యవసాయ అధికారి సుబ్బారావు, ఎస్ ఈ పి ఆర్ మురళి మోహన్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఆర్ అండ్ బి ఎస్ ఈ సంజీవయ్య, ఆర్టీసీ జిఎం రవిచంద్ర, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, ఏడి హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్ కృష్ణయ్య, ఏపీ మార్క్ పేడ్ అధికారి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య (పీఎంటీ, పి ఈ టీ) పరీక్షలు నిర్వహించడమే లక్ష్యం.

-జిల్లా ఎస్పీ,పి.జగదీష్.

-నీలం సంజీవరెడ్డి మైదానంలో పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహ ధారుఢ్య పరీక్షలు ప్రారంభం

-అధునాతన టెక్నాలజీ వినియోగం...సిసి కెమెరాల పర్యవేక్షణలో కానిస్టేబుల్ అభ్యర్థులకు పీఎంటి , పి ఈ టి,పరీక్షలు.

-జిల్లా ఎస్పీ దగ్గరుండి దేహదారుఢ్య పరీక్షలను పర్యవేక్షణ.

-దళారులు, మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోకుండా జాగ్రత్తగా ఉండండి.

-అభ్యర్థుల ప్రతిభ, సామర్థ్యం ఆధారంగానే ఉద్యోగం వస్తుందని గుర్తుంచుకోండి

-ఉద్యోగం ఇప్పిస్తామని ఎవరైనా మోసపు మాటలు చెప్పినా, ఆశ్రయించినా వెంటనే డయల్ - 100 లేదా సమీప పోలీసులకు తెలియజేయండి... చర్యలు తీసుకుంటాం.

-జిల్లా ఎస్పీ, పి.జగదీష్.





అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 30: అనంతపురం నీలం సంజీవరెడ్డి మైదానంలో ఈరోజు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు ప్రారంభమైయ్యాయి. జిల్లా ఎస్పీ,జగదీష్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రక్రియ యావత్తు సాంకేతిక పరిజ్ఞానంతో జోడించి నిర్వహిస్తుండడంతో పూర్తి పారదర్శకంగా కొనసాగుతోంది. అభ్యర్థులు మైదానంలోకి అడుగుడింది మొదలు తిరిగి బయటికి వెళ్లే వరకు ఆయా విభాగాల సిబ్బంది పకడ్బందీగా పక్కాగా విధులు నిర్వర్తించేలా ఎస్పి గారు స్వీయ పర్యవేక్షణ చేస్తున్నారు దళారులు, మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ గారు దేహదారుఢ్య పరీక్షలకు హాజరవుతున్న/ హాజరయిన అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల ప్రతిభ, సామర్థ్యం ఆధారంగానే ఉద్యోగం వస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అత్యంత అధునాతన టెక్నాలజీని వినియోగించి సిసి కెమెరాల పర్యవేక్షణలో ఇక్కడ దేహదారుఢ్య పరీక్షల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని ఎవరైనా మోసపు మాటలు చెప్పినా, ఆశ్రయించినా అలాంటి వారి సమాచారాన్ని వెంటనే డయల్ - 100 లేదా సమీప పోలీసులకు తెలియజేయాలన్నారు.పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత






సాధించిన జిల్లాలోని అభ్యర్థులకు అనంతపురం నీలం సంజీవరెడ్డి మైదానంలో సోమవారం దేహదారుఢ్య ( పీఎంటి , పి ఈ టి ) పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈరోజు నుండీ జనవరి 17 వరకు జరిగే ఈ ప్రక్రియకు పురుష అభ్యర్థులు 5242, మహిళా అభ్యర్థులు 1237 మొత్తం కలిపి 6,479 మంది హాజరుకానున్నారు. ఈరోజు అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలించడం ఆతర్వాత బయోమెట్రిక్ తీసుకున్నారు. తదనంతరం ఎత్తు, చాతీ వంటి ఫిజికల్ మెజర్ మెంట్స్ నిర్వహించారు. అనంతరం ...పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. దేహ దారుఢ్య పరీక్షల దగ్గర ఎక్కడ కూడా ఎలాంటి ఆరోపణలు, పొరపాట్లకు తావు లేకుండా ఆధునిక ఆర్ ఎఫ్ ఐ డి కంప్యూటరైజ్డ్ టెక్నాలజితో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ ప్రక్రియ యావత్తు పారదర్శకంగా జరిగేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించారు. జిల్లా ఎస్పీ గారు అక్కడే ఉంటూ స్వీయ పర్యవేక్షణ చేశారు. ఎదైనా సమస్యల పై అప్పీల్ చేసుకునే వారు రిక్విజేసేన్ రాసి ఇచ్చి జనవరి 17 వ తేదిన అప్పీలుకు రావాలని సూచించారు. దేహాదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం ఖచ్చితంగా ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా, జిల్లాలోని డీఎస్పీలు, పలువురు సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, ఐ.టి కోర్ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నిధులు రాబట్టి పోలీస్ శాఖ అభివృద్ధికి బాటలు : -హెూంమంత్రి వంగలపూడి అనిత

-గ్రేహౌండ్స్,ఆక్టోపస్,సైబర్ సెక్యూరిటీ సంస్థలను నెలకొల్పుతాం.

-పోలీస్ అకాడమీ(అప్పా) శాశ్వత భవనాల నిర్మాణానికి భూసేకరణ పూర్తి

-నేర నియంత్రణే లక్ష్యం..పోలీసుల వసతులకు ప్రాధాన్యం.

-జనవరి మొదటి వారంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ

-పోలీసులకు అత్యాధునిక శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

-రాష్ట్ర సచివాలయంలో ఎంపీ కేశినేని శివనాథ్ తో కలిసి హెూంమంత్రి సమీక్ష



అమరావతి, (కదిలించే వార్త) డిసెంబర్ 30: కేంద్ర ప్రభుత్వ నిధులు రాబట్టి పోలీస్ శాఖ అభివృద్ధికి బాటలు వేస్తామని హెూంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన బకాయిలు, నిధుల గురించి చర్చించినట్లు ఆమె పేర్కొన్నారు. పోలీస్, అగ్నిమాపక సేవలు, జైళ్లు, విపత్తునిర్వహణ, జిల్లా సైనిక సంక్షేమానికి సంబంధించిన కేంద్ర పథకాల నిధులు రాబట్టడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించినట్లు స్పష్టం చేశారు. కేంద్ర హెూంశాఖ పార్లమెంటరీ కమిటీలో సభ్యుడైన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)తో కలిసి సోమవారం రాష్ట్ర సచివాలయంలో హెూం, విపత్తు నిర్వహణ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులతో హెూంమంత్రి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...టెక్నాలజీ పెరుగుతూ నిరంతరం నేర స్వరూపం మార్చుకుంటోన్న నేపథ్యంలో పోలీసులకు తగిన సదుపాయాలు, శిక్షణ కేంద్రాల ఏర్పాటుపై సమాలోచనలు జరిపినట్లు హెూంమంత్రి తెలిపారు. అందులో భాగంగా సాంకేతికతతో కూడిన గ్రేహౌండ్స్,ఆక్టోపస్,సైబర్ సెక్యూరిటీ వంటి కీలక సంస్థలను నెలకొల్పేందుకు కృషి చేస్తామన్నారు.

### -కేంద్ర నిధులు, పోలీస్ శిక్షణ సంస్థలు రాబట్టడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం

కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సేకరించడం, పోలీసులకు కనీస సదుపాయాలు కల్పించడంపై గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం కనీసం దృష్టి పెట్టలేదని హెూంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. ఏపీ పోలీస్ అకాడమీ (అప్పా)కు సంబంధించి కూటమి ప్రభుత్వంలో వేగంగా అడుగులు పడుతున్నాయని హెూంమంత్రి అన్నారు. శాశ్వత భవనాలు నిర్మించేందుకు వీలుగా స్థల సేకరణ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. ఆక్టోపస్ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణం కోసం ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం గొండపల్లి వద్ద 76 ఎకరాల భూమిని కేటాయించామన్నారు. పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (గ్రే హౌండ్స్) నిర్మాణ ప్రతిపాదన కోసం విజయనగరం జిల్లా కొత్తవలస మండలం రెల్లి గ్రామంలో 498.23 ఎకరాల భూమిని సేకరించామన్నారు. రాష్ట్ర పోలీసులకు శిక్షణనిచ్చే పీటీసీ లేకపోవడం వలన అనంతపురం జిల్లాలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (పీటీసీ)లో ఎస్ ఐ స్థాయి ఆపై స్థాయి ఉద్యోగులకు శిక్షణనిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రూ హౌండ్స్ శిక్షణ కేంద్రాన్ని సైతం విశాఖపట్నంలో తాత్కాలికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెూం,విపత్తు నిర్వహణ శాఖలకు అవసరమైన సంస్థలు, శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ఏపీలో నేర రహిత సమాజాన్ని నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాలు రెండుగా విడిపోయి పది సంవత్సరాలు కావస్తోన్నప్పటికీ కేంద్రం నుండి రావాల్సిన 118 కీలక శిక్షణ సంస్థల ఏర్పాటు జరగలేదని ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. కేంద్ర హెూంశాఖ కమిటీలో సభ్యుడిగా ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను హెూంమంత్రి అనిత నేతృత్వంలో జనవరి 8,9 తేదీల్లో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాని కలిసి త్వరలో వివరిస్తామన్నారు. విపత్తు నిర్వహణకు సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన రూ.1150 కోట్ల తాత్కాలిక నిధులను కూడా రాబట్టాల్సి ఉందన్నారు. పోలీస్ స్టేషన్లు, జైళ్ళ ఆధునికీకరణకు కృషి చేస్తామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో హెూంశాఖ ప్రత్యేక కార్యదర్శి , ఐజీ విజయకుమార్, 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ, ఎస్పీ ఎస్ఐబీ, గీతాదేవి, జైళ్ల శాఖ అడిషనల్ ఎస్పీ రఘు, డీజీ ఫైర్ మాదిరెడ్డి ప్రతాప్, విపత్తునిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్, రాష్ట్ర సైనిక్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బ్రిగేడైర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాభివృద్ధికి ఇద్దరూ కలిసి పనిచేయండి

### సాయిప్రసాద్, విజయానంద్‌లకు సీఎం సూచన

### నియామకానికి ముందు ఇరువురితో భేటీ



అమరావతి, : రాష్ట్ర ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శిగా కె. విజయానంద్ నియమితులయ్యారు. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ(పొలిటికల్) కార్యదర్శి ఎస్. సురేశ్‌కుమార్ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మంగళవారం(31వ తేదీ) పదవీ విరమణ చేయన్నారు. ఈ నేపథ్యంలో తదుపరి ప్రధాన కార్యదర్శిగా కె. విజయానంద్‌ను సీఎం చంద్రబాబు ఎంపిక చేశారు. అనంతరం ఆయన నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు విడుదలయ్యాయి. కాగా, ఈ పోస్టుకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారుల పేర్లు వినిపించాయి. వీరిలో జి. సాయి ప్రసాద్ పేరు ప్రముఖంగా తెరమీదికి వచ్చింది. అయితే, ఈయనకు సర్వీసు ఇంకా ఉండడంతో విజయానంద్ వైపే చంద్రబాబు మొగ్గు చూపారు. కాగా, తనకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజయానంద్ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రత్యేక పరిస్థితులు: చంద్రబాబు


ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నియామకానికి సంబంధించిన జీవో జారీకి ముందు సీనియర్ ఐఏఎస్ అధికారులు సాయిప్రసాద్, విజయానంద్‌లతో ఉండవల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఇద్దరూ సీనియర్లే అయినప్పటికీ ప్రత్యేక పరిస్థితుల్లో విజయానంద్‌కు సీఎసగా అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఇద్దరూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సీనియర్ ఐఏఎసల సహాయ, సహకారాలు ప్రభుత్వానికి చాలా అవసరమని వివరించారు.

## పలు రంగాలపై పట్టు

తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కె. విజయానంద్ ఉమ్మడి కడప జిల్లాకు చెందినవారు. 1992 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన ఆయన ఉమ్మడి, విభజిత ఏపీలలో కీలక పోస్టుల్లో పనిచేశారు. విద్యుత్ సహా పలు రంగాల మంచి పట్టుసాధించారు. 1993లో తొలుత ఆదిలాబాద్ జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్‌గా విధుల్లో చేరిన ఆయన... 1996లో రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా, గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టు డైరెక్టర్‌గా పని చేశారు. 1997-2007 మధ్య ఉమ్మడి ఏపీలో రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. అనంతరం శ్రీకాకుళం, నల్గొండ జిల్లాల్లో కలెక్టర్‌గా సేవలందించారు. 2016-2019 మధ్య ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. 2019-2021 మధ్య రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2022లో ఏపీ జెన్కో చైర్మన్‌గా ఉన్న ఆయన 2023లో ఏపీ ట్రాన్స్‌కో చైర్మన్, ఎండీగా సేవలందించారు. విద్యుత్ రంగంలో ఆయనకు సుదీర్ఘ అనుభవం ఉంది. దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ రంగంపై అవగాహన ఉండడంతో పాటు విద్యుదుత్పత్తి, ప్రసారం, పంపిణీపై అపారమైన అనుభవం సొంతం చేసుకున్నారు. ఏపీతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో విద్యుత్ రంగానికి సంబంధించిన సమస్యలు తలెత్తినప్పుడు వాటి పరిష్కారానికి ఆయన ఇచ్చిన సలహాలు, సూచనలు ఎంతో దోహదపడ్డాయి.

# మత్తుమందు దొరకని రాష్ట్రంగా తెలంగాణ

### 9.87% పెరిగిన క్రైమ్.. రికవరీలు అద్భుతం
### పక్కా వ్యూహంతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట
### సొత్తును వెనక్కు తేవడంలో రాష్ట్రం టాప్
### ఫోన్ ట్యాప్ కేసులో ఇంటర్‌పోల్ సాయం
### 'సంధ్య థియేటర్'పై విచారణ సాగుతోంది
### వార్షిక నివేదిక విడుదలలో డీజీపీ జితేందర్




హైదరాబాద్, : "తెలంగాణలో డ్రగ్స్ అమ్మాలన్నా.. కొనాలన్నా భయపడేలా.. పట్టుబడితే శిక్ష తప్పదనేలా చర్యలు తీసుకుంటున్నాం. డ్రగ్స్ రహితంగా.. మత్తుమందు దొరకని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నాం" అని డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఈ ఏడాది మొత్తం 1,942 డ్రగ్స్ కేసుల్లో 4,682 మందిని అరెస్టు చేశామని, రూ.142.95 కోట్ల విలువైన మత్తుపదార్థాలను సీజ్ చేశామని గుర్తుచేశారు. ఈ కేసుల్లో నిందితులకు చెందిన రూ.55.8 కోట్ల ఆస్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆదివారం ఆయన రాష్ట్ర వార్షిక నేర నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. మావోయిస్టుల కట్టడికి, సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. "సైబర్ నేరాల్లో డబ్బు పోగొట్టుకున్న వారికి రూ.180 కోట్ల మేర తిరిగి ఇప్పించాం. ఈ ఏడాది సైబర్ నేరాలకు సంబంధించి 25,184 ఫిర్యాదులు వచ్చాయి. గత ఏడాది(17,571 ఫిర్యాదులు)తో పోలిస్తే.. సైబర్ నేరాల్లో 25.18% పెరుగుదల ఉంది. సైబర్ నేరాల్లో రికవరికీ సంబంధించి దేశంలోనే తెలంగాణ టాప్‌లో ఉంది" అని వ్యాఖ్యానించారు. మొత్తమ్మీద ఈ ఏడాది నేరాల్లో 9.87% పెరుగుదల ఉందన్నారు. "గత ఏడాది మొత్తం 2,13,121 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది వాటి సంఖ్య 2,34,158గా ఉంది. వీటిల్లో 1,55,639 కేసులను నవంబరు నెలాఖరులోగా పరిష్కరించాం. ప్రాసిక్యూషన్, పోలీసు శాఖ కలిసి పనిచేయడం వల్ల చాలా కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చేయడం సాధ్యమైంది. వీటిల్లో మూడు మరణ శిక్షలు, 215 జీవిత ఖైదు శిక్షలున్నాయి. శిక్షలు పడ్డ వారిలో 35 మంది రౌడీషీటర్లున్నారు" అని వివరించారు.

## మహిళలపై నేరాలు

మహిళలపై నేరాలు స్వల్పంగా పెరిగాయని డీజీపీ చెప్పారు. గత ఏడాది 19,013 కేసులు నమోదవ్వగా.. ఈ ఏడాది వాటి సంఖ్య 19,922కు పెరిగిందన్నారు. రాష్ట్రంలో మిస్సింగ్ కేసుల్లో 18% మేర తగ్గుదల నమోదైందని వివరించారు. "రాష్ట్రంలో పనిచేస్తున్న 27 భరోసా కేంద్రాలు గృహహింస, వరకట్న వేధింపులు, అత్యాచారం కేసుల్లో బాధితులకు అండగా ఉంటున్నాయి. ఈ ఏడాది షీటీమ్స్‌కు 10,862 ఫిర్యాదులు రాగా.. వాటిపై 830 కేసులు నమోదు చేశాం. మిగతా వాటిల్లో 3,329 పెటీ కేసులు. ఇతర కేసులను కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించాం. భరోసా కేంద్రాలకు 2,964 ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో 1,974 పోక్సో కేసులు కాగా.. 574 అత్యాచారాలు, 436 ఇతర వేధింపులకు సంబంధించిన కేసులున్నాయి" అని వెల్లడించారు. రేప్, పోక్సో కేసులకు సంబం?ధించి బాధితులకు ప్రభుత్వం రూ.5.42కోట్ల మేర నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని జితేందర్ తెలిపారు. "గత ఏడాది 23,491 రోడ్డు ప్రమాద కేసులు నమోదవ్వగా.. ఈ వాటి సంఖ్య 20,702కు తగ్గాయి. రోడ్డు ప్రమాదాల్లో మరణాలు కూడా 1.49% మేర తగ్గాయి. గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 6,640మంది మరణించగా, ఈ ఏడాది 6,541మంది మరణాలు నమోదయ్యాయి. అత్యంత ఘోరమైన ప్రమాదాలు 2,336 నుంచి 1,018కి తగ్గాయి" అని వివరించారు. రోడ్డు ప్రమాదాల బ్లాక్‌స్పాట్లను ఎప్పటికప్పుడు గుర్తించి, ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి, తగు చర్యలు తీసుకోవడం ప్రమాదాల్లో తగ్గుదల సాధ్యమైందన్నారు. డీజీపీ వెల్లడించిన మరిన్ని ముఖ్యాంశాలు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటర్‌పోల్ సాయం తీసుకుంటున్నట్లు డీజీపీ పేర్కొన్నారు. విదేశాల్లో తలదాచుకుంటున్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్‌లను రప్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సంధ్య థియేటర్ ఘటనపై విచారణ కొనసాగుతోందని, కోర్టు పరిధిలోని అంశం కావడంతో దీనిపై మాట్లాడలేనని స్పష్టంచేశారు. బౌన్సర్లపై వచ్చిన ప్రతి ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని, తేడా వస్తే వదిలేది లేదన్నారు.?ెుట్ట మొదటి డిజిటల్ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో(సీఎసబీ), తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో(టీ-న్యాబ్)ను మరింత పటిష్ఠం చేస్తున్నాం. ప్రొవిజన్ మరియు లాజిస్టిక్ విభాగం ద్వారా పాత వాహనాలు, సామగ్రి అమ్మకం ద్వారా రూ.9.49 కోట్లను ప్రభుత్వానికి డిపాజిట్ చేశామన్నారు. రాష్ట్రంలో 53,651 సీసీ కెమెరాలు పోలీసు ఠాణాల్లో ఉన్నాయని.. 11,64,645 సీసీ కెమెరాలు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా అనుసంధానమై ఉన్నాయని చెప్పారు. సగం ఠాణాల్లో సీసీ కెమెరాలు లేవని 'ఆంధ్రజ్యోతి' అడిగి ప్రశ్నకు బదులిస్తూ.. దశల వారీగా అన్ని పోలీసస్టేషన్లలో వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. పని ఒత్తిడి, వివిధ కారణాలతో పోలీసు సిబ్బంది ఆత్మహత్యలు నమోదయ్యాయని, వీటిని నివారించేందుకు ప్రతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఎప్పటికప్పుడు పోలీసు శాఖలో రిక్రూట్‌మెంట్లు జరుపుతున్నామని.. ఈ ఏడాది 13 వేల మంది కొత్త కానిస్టేబుళ్లు నియమితులయ్యారని డీజీపీ వివరించారు. వీరిలో 30% మహిళలేనని తెలిపారు. డయల్ 100, 112 సమర్థంగా పనిచేస్తున్నాయని, ఫిర్యాదు వచ్చిన 10 నిమిషాల్లో పోలీసులు సంఘటనాస్థలికి వెళ్తున్నారని వివరించారు.

## పిల్లల రక్షణకు హ్యాండ్ బుక్

డిజిటల్ యుగంలో చిన్నారులు సైతం స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లను వాడుతున్నారు. ఇంటర్నెట్‌ను సర్ఫ్ చేయగలుగుతున్నారు. ఈ నేపథ్యంలో పిల్లల భద్రతకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో(సీఎసబీ) రూపొందించిన హ్యాండ్ బుక్‌ను డీజీపీ విడుదల చేశారు. స్మార్ట్ ఫోన్లను పిల్లలు ఎంత సేపు వాడవచ్చు? ఏయే యాప్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి? పేరంటల్ కంట్రోల్ ఎలా? తదితర అంశాలపై సైబర్ సెక్యూరిటీ నిపుణులు అందజేసిన సూచనలను హ్యాండ్ బుక్‌లో పొందుపరిచినట్లు డీజీపీ వివరించారు.

## చలానాలు మా లక్ష్యం కాదు

ట్రాఫిక్ చలాన్ల ద్వారా రూ. 100 కోట్లు లేదా రూ.200 కోట్లను ప్రభుత్వానికి ఇవ్వడం తమ లక్ష్యం కాదని డీజీపీ స్పష్టం చేశారు. రహదారి భద్రత, ప్రయాణికుల ప్రాణాలను కాపాడడం తమ విధి అని వివరించారు. 2014కు ముందు 4% మంది వాహనదారులే హెల్మెట్ ధరించేవారని, ఇప్పుడు వారి శాతం 80కి పెరిగిందన్నారు. రోజూ 3,500 కొత్త వాహనాలు రోడ్డెక్కుతున్నాయని, వీటిల్లో ఒక్క హైదరాబాద్‌లోనే 2 వేలకు పైగా ఉంటాయన్నారు.

# గోదావరి-పెన్నా అనుసంధానానికి గ్రీన్‌సిగ్నల్

### 3 నెలల్లో పనులు ప్రారంభించి మూడేళ్లలో పూర్తి
### జల హారం.. సీమకు వరం
### 80 లక్షల మందికి తాగునీరు
### కొత్తగా ఏడున్నర లక్షల ఎకరాల ఆయకట్టు
### 22.5 లక్షల ఎకరాలకు సాగునీటి స్థిరీకరణ
### పరిశ్రమలకు 20 టీఎంసీల జలాలు
### ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం నిర్దేశం
### కేంద్రం నుంచీ సానుకూల స్పందన
### మంత్రి నిర్మలతో ప్రాజెక్టుపై మాట్లాడిన బాబు
### ఏషియా బ్యాంక్ నుంచి సహకారానికి హామీ
### రూ.40వేల కోట్లు లభించే అవకాశం
### ప్రకాశం, నెల్లూరుతోపాటు సీమ జిల్లాలకు వరం
### పోలవరం నుంచి బనకచర్ల రెగ్యులేటరుకు...
### బొల్లాపల్లి రిజర్వాయర్ మీదుగా 2టీఎంసీలు
### దూరాన్ని తగ్గించడం, అక్కడక్కడ రిజర్వాయర్లు
### నిర్మించడంపై అధికారులకు సీఎం సూచనలు
### యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణకు ఆదేశాలు




అమరావతి, : దుర్భిక్ష జిల్లాలకు జలదానం చేసేందుకు ఉద్దేశించిన గోదావరి – పెన్నా నదుల అనుసంధానానికి ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. క్షామం నుంచి రాష్ట్రాన్ని శాశ్వతంగా బయటపడేసే కీలక ప్రాజెక్టుకు కేంద్రం నుంచీ సానుకూల స్పందన లభించింది. ఈ మేరకు తన ఢిల్లీ పర్యటనలో సీఎం గట్టి ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలోనే జల సంధానానికి సై అంటూ కూటమి ప్రభుత్వం తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతోంది. ఆదివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో గోదావరి–పెన్నా అనుసంధాన పథకంపై చంద్రబాబు సమీక్షించారు. ఉన్నతాధికారులంతా పాల్గొన్న ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ప్రాజెక్టును మూడు నెలల్లో ప్రారంభించి మూడేళ్లలో యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని చంద్రబాబు నిర్దేశించారు. తొలిదశలో గోదావరి–బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు రోజుకు రెండు టీఎంసీల చొప్పున పంపే ప్రతిపాదనకు ఆయన సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. గోదావరి– పెన్నా అనుసంధాన ప్రక్రియలో భాగంగా తొలిదశలో పోలవరం కుడి ప్రధాన కాలువ నుంచి బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌కు రోజుకు రెండు టీఎంసీలను ఎత్తిపోసేలా కార్యాచరణను సిద్ధం చేయాలని జల వనరులు, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు సాయిప్రసాద్, పీయూష్‌లను సీఎం చంద్రబాబు ఆదేశించారు. విశ్వసనీయ సమాచారం మేరకు...సమగ్ర ప్రాజెక్టు నివేదికను తయారు చేసి .. టెండర్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని సూచించారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో గోదావరి - పెన్నా నదుల అనుసంధానంపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలను ముఖ్యమంత్రి వివరించారు. ఈ పథకానికి కేంద్రం నుంచి ఆర్థిక సాయాన్ని కోరినట్లుగా వెల్లడించారు. ఇందుకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## చురుగ్గా అడుగులు..

గోదావరి–పెన్నా అనుసంధానానికి కేంద్రం ఆర్థికంగా సహకారాన్ని అందించేందుకు సూత్రప్రాయంగా అంగీకరించింది. ఆర్థిక సహకారంపై పలు ఆలోచనలు చేస్తున్న కేంద్రం... ఏషియా డెవలప్‌మెంట్ బ్యాంకు నుంచి రూ.50,000 కోట్లు తీసుకుని .. అందులో రూ.40,000 కోట్లను గోదావరి - పెన్నా అనుసంధానం పథకానికి ఇచ్చే ప్రతిపాదనను కేంద్ర ఆర్థిక శాఖ పరిశీలిస్తోంది. కాగా.. ఉన్నతస్థాయి సమావేశంలో .. నిధుల సమీకరణపై ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూశ్ కొన్ని సూచనలు చేశారు. వాటిన్నింటినీ పరిగణనలోనికి తీసుకుందామని, త్వరలోనే స్పష్టతకు వద్దామని అధికారులకు సీఎం చంద్రబాబు తెలిపారు.

## దుర్భిక్ష జిల్లాలకు మహర్దశ

కృష్ణానదీ జలాలు రాష్ట్ర అవసరాలను పూర్తిగా తీర్చే పరిస్థితి లేదు. దీంతో గోదావరి జలాలను రాష్ట్రమంతటికీ తరలించడమే అత్యున్నతమైన ఆలోచనగా ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. గోదావరి జలాలను తరలించడం ద్వారా కరువును శాశ్వతంగా నివారించవచ్చునని భావిస్తున్నారు. రాష్ట్రంలో దుర్భిక్షం అనేదేలేకుండా పోతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ పథకం సాకారమైతే దుర్భిక్ష జిల్లాలకు మహర్దశ పట్టినట్టేనని వ్యాఖ్యానిస్తున్నారు.

## అనుసంధానం ఇలా..

గోదావరి నుంచి కృష్ణానదికి ముందుగా జలాలను తరలిస్తారు. కృష్ణానదినుంచి బొల్లాపల్లి రిజర్వాయరుకు, అక్కడినుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు ఎత్తిపోస్తారు. అయితే, దూరాన్ని తగ్గించేలా కార్యాచరణను రూపొందిస్తున్నారు. తరలించిన నదీజలాలను నిల్వ చేసేలా రిజర్వాయర్లు నిర్మించడంపై దృష్టి సారించారు. మార్గమధ్యంలో ఎక్కడక్కడ రిజర్వాయర్లు అవసరమనేది కార్యాచరణను సిద్ధం చేయాలని జల వనరులశాఖను చంద్రబాబు ఆదేశించారు. రోజుకు 38,845 క్యూసెక్కుల చొప్పున 54 రోజుల్లో 215.5 టీఎంసీలను గోదావరి నుంచి తరలించేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందుకోసం ప్రస్తుత పోలవరం కుడి ప్రధాన కాలువను 25,000 క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచుతారు. తాడిపూడి కెనాల్‌ను 1,500 నుంచి 5,000 క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచుతారు. ఈ సమీక్షా సమావేశంలో జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ పీయూశ్, జలవనరులశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు, పోలవరం ప్రాజెక్టు సీఈ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనుసంధానం పథకంపై అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

# మళ్లీ తెలుగు వెలుగులు

### అన్ని బడుల్లో త్వరలో తెలుగు మాధ్యమం
### ప్రాథమిక స్థాయి నుంచి అమలుకు చర్యలు
### ఆ దిశగా ప్రభుత్వ ప్రయత్నాలు ప్రారంభం
### తెలుగు భాష పరిరక్షణ, ప్రోత్సాహానికి సిద్ధం
### రాష్ట్రంలో సాహితీ టూరిజాన్ని అభివృద్ధి చేస్తాం
### ప్రకటించిన పర్యాటక మంత్రి కందుల దుర్గేష్
### 'తెలుగు' కోసం కలసి కదులుదాం: మంత్రి సత్యకుమార్
### ముగిసిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

విజయవాడ, : భాషాభిమానులు, కవులు, రచయితలు, మేధావులు కోరుతున్నట్టుగా రాష్ట్రంలో అన్ని విద్యాలయాల్లోనూ ప్రాథమిక స్థాయి నుంచి తెలుగు మాధ్యమం అమలు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని చెప్పారు. విజయవాడలో రెండు రోజులపాటు నిర్వహించిన ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. ముగింపు సభకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాజమహేంద్రవరంలోని బేతిని గ్రంథాలయం, విశాఖలో ఆంధ్ర విశ్వవిద్యాలయం గ్రంథాలయం మన భాషా వికాసానికి, వ్యక్తిత్వ వికాసానికి ఎంతో తోడ్పాటును అందించాయని, వాటిని సాహితీ పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తే నేటితరం పిల్లలకు భాషపై ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. ఎకో టూరిజం, వైల్డ్‌లైఫ్ టూరిజంతో పాటు సాహితీ టూరిజాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఇతర రాష్ట్రాలు మాతృభాషకు ఇస్తున్న ప్రాధాన్యం మనం ఇవ్వలేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. భాషను పరిరక్షించడానికి ప్రభుత్వాలే కాకుండా పౌరసమాజం తగిన పాత్ర పోషించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో మునిగిపోతున్న విద్యార్థులను పుస్తక పఠనం వైపు మళ్లించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. మాతృభాషను పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. మహాసభల్లో ఆమోదించిన తీర్మానాలతో పాటు ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. రాజకీయ నాయకుల్లో చిత్తశుద్ధి లేకపోవడంతో తెలుగు భాష ఔన్నత్యాన్ని కోల్పోతోందన్నారు. అమృత భాషగా భావించే తెలుగుకు వైసీపీ తూట్లు పొడిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భాష వికాసాన్ని నాశనం చేశారని ఆరోపించారు. మాతృభాషకు, పరాయి భాషకు తల్లిపాలు తాగి ఎదిగిన బిడ్డకు, పోత పాలు తాగి పెరిగిన బిడ్డకు ఉన్నంత వ్యత్యాసం ఉంటుందని వ్యాఖ్యానించారు. మాతృభాషలో విద్యా బోధన జరిగినప్పుడు విద్యార్థుల్లో సంపూర్ణ మానసిక వికాసం పెంపొందుతుందని తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేస్తే తెలుగు భాష పరిస్థితి ఏమిటని మంత్రి దుర్గేష్ ప్రశ్నించారు.

నేతల పిల్లలు సర్కారీ బడులకు

రాజకీయ నేతల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపినప్పుడు భాష దానికదే ఎదుగుతుంది. మనం, మన కుటుంబాలు ఎదిగి మిగిలిన వారంతా తెలుగు భాషం కోసం పనిచేయండని కూర్చుంటే పరిరక్షణ సాధ్యం కాదు. రాజకీయ నాయకులే తెలుగు భాషను చిన్నచూపు చూస్తున్నారు. తెలుగును జగన్ నాశనం చేశారు. ప్రపంచంతో పోటీ పడాలంటే తెలుగు పనికిరాదని నేరుగా చెబుతున్నారు. ప్రపంచంలో 15కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారు. అటువంటప్పుడు భాష ఎలా నశిస్తుంది? తమిళనాడు, కర్ణాటక తరహాలో తెలుగు రాష్ట్రాల్లో కూడా మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలి.

**- కె.రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి**

### తెలుగుకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ

తెలుగు భాషకు ప్రత్యేకంగా ఓ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. వైసీపీ ప్రభుత్వం విద్యావ్యవస్థను నాశనం చేసింది. ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి తెలుగు మాధ్యమం ఉండాలని మేధావులు కోరుతున్నారు. దీనిపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేయాలి.

**- కొలనుకొండ శివాజీ, పీసీసీ ఉపాధ్యక్షుడు**

### ఏ భాషకూ రాని ప్రమాదం వచ్చింది

దేశంలో ఏ భాషకూ రాని ప్రమాదం తెలుగుకు వచ్చింది. అంతరించే స్థాయికి చేరింది. తెలుగులో మాట్లాడిన వారిని ద్వితీయ శ్రేణి పౌరులుగా చూసే స్థితికి సమాజం చేరుకుంది. దీనికి పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. వైసీపీ హయాంలో ఇంగ్లిష్ మీడియం బిల్లును అసెంబ్లీలో ఆమోదించి శాసన మండలికి పంపారు. నాడు మండలిలో నేను అడిగిన ప్రశ్నకు అప్పటి మంత్రి ఆదిమూలపు సురేష్ సమాధానం చెప్పలేకపోయారు.

**- పి.అశోక్‌బాబు, ఎమ్మెల్సీ**

### న్యాయవ్యవస్థలో తెలుగు తీర్పులకు 'ఏఐ'

### జస్టిస్ కృష్ణమోహనరావు

న్యాయవ్యవస్థలో తీర్పులను మాతృభాషలో ఏఐ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) పరంగా ఇవ్వడానికి ప్రయత్నాలు మొదలుపెట్టినట్టు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.కృష్ణమోహనరావు తెలిపారు. ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభల్లో భాగంగా 'తెలుగులో న్యాయపాలన' అంశంపై ఆదివారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. తెలుగులోకి అనువాదం చేసేటప్పుడు ఆంగ్ల పదాలకు సరిపోయే సమానార్థక పద సంపదను సృష్టించుకుని స్థిరీకరించుకోవాలని సూచించారు. తెలుగులో తీర్పును వెలువరించాలంటే ఇంగ్లిష్ తీర్పులను అనువదించడానికి అనువాదకులను నియమించుకోవాల్సి ఉంటుందని, ఈ స్థానాల్లో తెలుగుపై పట్టున్న వారిని ఎంపిక చేయాలని కోరారు. మాతృభాషను పరిరక్షించడానికి ఇళ్లల్లో వాడుక భాషను ఉపయోగిస్తే సరిపోదని, మాతృభాష మాధుర్యాన్ని పిల్లలకు చూపించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. తెలుగును ఒక పాఠ్యాంశంగా అమలు చేయడం కాదని, తెలుగు మాధ్యమాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని జస్టిస్ కృష్ణమోహనరావు అభిప్రాయపడ్డారు.

## ప్రభుత్వ ఆదేశాలు తెలుగులో..: సత్యకుమార్

రాజకీయంగా సిద్ధాంతాలు వేరైనప్పటికీ, వాటిని పక్కనపెట్టి మాతృభాష పరిరక్షణ కోసం కలసికట్టుగా ప్రయాణం చేద్దామని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభల్లో భాగంగా రెండోరోజు ఆదివారం 'తెలుగు భాషాభివృద్ధి- తెలుగు భాష పరిరక్షణ- రాజకీయ నాయకుల పాత్ర' అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథి మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ తెలుగు భాషా పరిరక్షణ యజ్ఞంలో తానూ భాగస్వామినవుతానని చెప్పారు. అధికారుల కోసం తెలుగు భాషపై ఓ సదస్సు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ శాఖల్లో ఆదేశాలు తెలుగులో వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## మాతృభాష పరిరక్షణ కోసం త్యాగాలకు సిద్ధం కావాలి

సభకు అధ్యక్షత వహించిన సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మాతృభాష పరిరక్షణ కోసం త్యాగాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు కొన్ని చట్టాలు చేసి భాషను నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి రాజకీయ నేతలు ఉపయోగిస్తున్న భాషపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. భాష సంస్కృతిని పాటించని నేతలపై ఆయా పార్టీల అధినేతలు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంట్లో చందమామ, బంతి అని నేర్చుకున్న పిల్లలకు బడికి వెళ్లాక మూన్, బాల్ అన్న పదాలు నేర్పిస్తున్నారని, ఒకవిధంగా ఇది భ్రూణహత్య వంటిందని వ్యాఖ్యానించారు. పసితనంలోనే భాషను చంపేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. అండమాన్‌లోని ఒక దీవిలో నివసించే తెగలో 75మంది జనాభా మాత్రమే ఉంటారని తెలిపారు. సముద్రపు అల అనే పదానికి వారు 60 పర్యాయపదాలు సృష్టించుకున్నారని వివరించారు.

## పదసంపద లేకే పరాయి పదాలు

తెలుగు భాషకు తగినంత పదసంపద లేదు. అందుకే ఆంగ్ల పదాలను తెలుగులోకి జోడిస్తున్నారు. తెలుగు పదసంపదను పెంచుకోవడానికి భాషా పండితులు నిఘంటువును తయారు చేయాలి. ఆ పదాలను పాటలు, కవిత్వాలు రాసే రచయితలకు పరిచయం చేయాలి. క్రియ, నామవాచకాల్లో ప్రస్తుత నేపథ్యానికి కావాల్సిన తెలుగు పదాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. నాటినుంచి నేటి వరకు తెలుగులో ఎలాంటి మార్పులు రాలేదు. ఆదికావ్యం పుట్టిన గోదావరి ఒడ్డు నా సాహిత్యానికి ప్రేరణ. పండిత, పామరులకు రంజకంగా ఉండేలా రాయాలన్నది రచయితల అభిప్రాయం. పండితులను కాకపోయినా పామరులను రంజింప చేస్తే చాలన్న ధోరణి పెరిగింది.

**- అనంతశ్రీరాం, సినీ గేయ రచయిత**

### ఆ ప్రేమ మనకెందుకు లేదు?

అమెరికాలో స్థిరపడిన తెలుగువారు తమ పిల్లలను వారానికి ఒకసారి తెలుగు బడులకు పంపుతారు. తెలుగు భాషను పరిచయం చేస్తారు. అమెరికాలో ఉన్నవారికి భాషపై అంత ప్రేమ ఉన్నప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న మనకు ఎందుకు లేదు? తల్లిదండ్రులు పిల్లలను ఇంగ్లిష్ మీడియంలోనే ఎందుకు చేర్పిస్తున్నారు? ఈ ధోరణి మారాలి.

**- అంబికా కృష్ణ, సినీ నిర్మాత**

### 18 తీర్మానాలు ఆమోదం

ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభల్లో 18 తీర్మానాలను మహాసభల కార్యదర్శి జీవీ పూర్ణచందు ప్రవేశపెట్టగా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అవి... ఇంటా, బయట అన్ని సామాజిక జీవన ప్రామాణికాల్లో తెలుగును ఉపయోగించాలి. కనుమరుగైన పదాలను వెలికి తీసే బాధ్యతను రచయితలు తీసుకోవాలి. ఆంగ్ల పదాలకు సమానమైన పదాలను సృష్టించాలి. ప్రాథమిక విద్య వరకు మాతృభాషలో బోధన జరగాలి. డిగ్రీలో తెలుగును ఒక పాఠ్యాంశంగా బోధించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. ఇంజనీరింగ్, వైద్య విద్యను మాతృభాషలో బోధించాలనే కేంద్ర ప్రభుత్వ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జీవో 85ను హైకోర్టు కొట్టేయడంపై సుప్రీంకోర్టులో దాఖలు చేసిన ఎస్ఎల్‌పీని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. హైకోర్టుల్లో వాద ప్రతివాదనలు, తీర్పులు తెలుగులో జరిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. తెలుగు భాషా?భివృద్ధి ప్రాధికార సంస్థను పటిష్ఠంగా నిర్మించి ని?ధులు కేటాయించాలి. పాలనావ్యవహారాల్లో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో జరిగేలా చర్యలు తీసుకోవాలి. వైసీపీ తెలుగు అకాడమీని తెలుగు, సంస్కృత అకాడమీగా మార్చి, దిగజార్చిన దాని ఔన్నత్యాన్ని పునరుద్ధరించాలి. రాష్ట్రంలో తెలుగు వర్సిటీని, కళల పరిశోధన, పరిరక్షణ కోసం సాంస్కృతిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి. సమగ్ర లక్ష్యాలు, విధులు, నిధులతో వివిధ అకాడమీలను పటిష్ఠం చేయాలి. గ్రంథాలయ సంస్థలను పటిష్ఠం చేసి, పుస్తకాలు కొనుగోలు చేయాలి. రాష్ట్ర గ్రంథాలయం, రాష్ట్ర మ్యూజియం ఏర్పాటు చేయాలి. తెలుగులో చదివినవారికి ఉద్యోగాల్లో 5శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. తెలుగు భాషను పరిరక్షించడానికి, సాంస్కృతిక వైభవాన్ని నిలబెట్టడానికి, కళారూపాలను, దృశ్యకళలను కాపాడడానికి తెలుగు ప్రభుత్వాలు సాంస్కృతిక, భాషా విధానాలను రూపొందించి ప్రకటించాలి.




## ఇంగ్లిష్‌కు 6 రోజులు.. తెలుగుకు 40 రోజులు

ఆంగ్లంలో తీర్పులు రాయడానికి 6 రోజుల సమయం పడితే, తెలుగులో తీర్పును రాయడానికి 40 రోజులు పట్టింది. నేను ఇప్పటి వరకు 2 తీర్పులు తెలుగులో ఇచ్చాను. ఆ సమయంలో అనేక వ్యయప్రయాసలు ఎదురయ్యాయి. తెలుగు విభాగాధిపతిగా ఉన్న నా మిత్రుడిని పిలిపించుకుని సమానార్థక పదాలతో ఇంగ్లిష్ తీర్పును తెలుగులోకి అనువదించాను.

– జస్టిస్ కె.మన్మథరావు, హైకోర్టు న్యాయమూర్తి

చట్టాలను తెలుగులోకి అనువదించాలి

తెలంగాణ హైకోర్టులో ఇప్పటి వరకు 1,100 తీర్పులను, సుప్రీంకోర్టుకు సంబంధించి 2,500 తీర్పులను తెలుగులోకి తర్జుమా చేశాం. ఏపీలో 547 హైకోర్టు, 860 సుప్రీంకోర్టు తీర్పులను తెలుగులోకి అనువదించారు. దీనికోసం సుప్రీంకోర్టు రూపొందించిన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తేనే అనువాదం చేసిన తీర్పులకు నిధులు విడుదల చేస్తుంది. తీర్పులు మాతృభాషలో వెలువరించాలంటే ముందుగా ప్రభుత్వాలు చట్టాలను తెలుగులోకి అనువదించాలి. ఇది న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఆంగ్ల పదాలకు.. తెలుగులో సమానార్థక పదాలు 90వేలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. వీటితో ఎన్ని తీర్పులను మాతృభాషలో ఇవ్వగలం?

**- జస్టిస్ కె.లక్ష్మణ్, టీ. హైకోర్టు న్యాయమూర్తి**

### తెలుగు వల్లే న్యాయవాదినయ్యా

నేను న్యాయ విద్యను అభ్యసించడానికి, న్యాయవాదిగా మారడానికి తెలుగే కారణం రోబోలు ఒక కమాండ్ ఇస్తే సొంత భాషను తయారు చేసుకుని సంభాషించుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆత్మాభిమానం ఉన్న తెలుగువారు పరాయి భాషలో సంభాషించడం ఆలోచించాల్సిన విషయం. న్యాయవ్యవస్థలో 95శాతం మంది తెలుగులోనే మాట్లాడతారు. కాగితాలు తెలుగులో ఉన్నప్పటికీ ఇంగ్లిషలో మాట్లాడుతున్నామంటే మనం ఏ స్థాయికి దిగజారిపోయామో ఆత్మపరిశీలన చేసుకోవాలి.

– జస్టిస్ భీమపాక నగేష్, టీ–హైకోర్టు న్యాయమూర్తి

## ఆంగ్లేయుల పాలనలోనే తెలుగు తీర్పులు

బ్రిటిషర్లు పరిపాలించేటప్పుడు న్యాయస్థానాల్లో తీర్పులు తెలుగులో వెలువరించేవారు. అప్పటి బ్రిటిష్ న్యాయమూర్తులు తీర్పులను తెలుగులోకి అనువాదం చేయించుకుని ఉత్తర్వులు ఇచ్చేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మాత్రం ఆంగ్లంలో తీర్పులు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది. మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లోని న్యాయస్థానాల్లో ఇప్పటికీ అక్కడి మాతృభాషల్లోనే తీర్పులు ఇస్తున్నారు. మాతృభాషను వదులుకుంటే కన్నతల్లిని వదులుకున్నట్టే. మాతృభాషపై పట్టు లేకపోతే ఇతర భాషల్లోనూ నైపుణ్యం సాధించలేం. తెలుగు పదిలంగా ఉండాలంటే విద్యావిధానంలో మార్పులు రావాలి. ఒకటి నుంచి పదో తరగతి వరకు తెలుగు మాధ్యమాన్ని కచ్చితంగా అమలు చేయాలి.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710